www.epaper.asthramdaily.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం

తెలుగు దిన పత్రిక

సంగారెడ్డి- హైదరాబాద్ | సోమవారం, అక్టోబర్5,2026 | ఎడిటర్: పి. జయరాం | సంపుటి: 1 | సంచిక:206 | పేజీలు: 8 | వెల: రూ.5/-

ఆ గ్రామంలో రాత్రయితే చాలు హడల్


అనంతపురం జిల్లాలోని ఓ గ్రామంలో చీకటి పడితే చాలు, ప్రజలు తీవ్ర భయాందోళనలతో వణికిపోతున్నారు. రాత్రి వేళ ఎక్కడి నుంచి వస్తున్నాయో తెలియని రాళ్లు ఇళ్లపై వర్షంలా కురుస్తుండటంతో, ఏం జరుగుతుందో అర్థంకాక బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఈ వింత ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది.వివరాల్లోకి వెళితే.. పామిడి మండలం పరిధిలోని అప్పాజీపేట గ్రామంలో గత వారం రోజులుగా ఈ అంతుచిక్కని ఉదంతం చోటుచేసుకుంటోంది. ప్రతిరోజూ రాత్రి సుమారు 10 గంటల సమయంలో ఇళ్లపై ఎవరో భారీ రాళ్లను విసురుతున్నారు. కొద్ది నిమిషాల వ్యవధిలో దాడులు పునరావృతం అవుతున్నాయి. గ్రామంలో చాలా ఇళ్లు రేకుల షెడ్లు కావడంతో, ఈ రాళ్ల దాడికి అవి దెబ్బతింటున్నాయి. ఈ ఘటనల్లో ఇద్దరు గ్రామస్థులకు స్వల్ప గాయాలయ్యాయి.మొదట ఇది ఆకతాయిల పనేనని భావించిన గ్రామస్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దేశవ్యాప్తంగా కులగణన జరగాలి

- తెలంగాణకు బీసీ సీఎం ఖాయం
- బీసీలకు రాహుల్, రేవంత్, భట్టి మద్దతు
- అన్ని వర్గాల సహకారంతో బీసీలకు దక్కాల్సిన వాటా తీసుకుంటాం
- ఓబీసీ సింహగర్జనలో మహేశ్ గౌడ్

మోదీ నమ్మకద్రోహి.. కేసీఆర్ బీసీ వ్యతిరేకి

హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం



తెలంగాణకు బీసీ నేత ముఖ్యమంత్రి కావడం ఖాయమని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రి అవుతారన్న ధైర్యాన్ని ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కల్పించారన్నారు. అగ్రవర్ణాలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల మద్దతుతో బీసీలకు దక్కాల్సిన వాటాను తీసుకుంటామని, అవసరమైతే తమ హక్కుగా పోరాడి లాక్కుంటామని స్పష్టం చేశారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో టీపీసీసీ ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో సింహగర్జన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీలకు రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మద్దతు ఉంటుందని, వారి సహకారంతో రాష్ట్రంలో బీసీ నేత సీఎం అవుతారని తెలిపారు.పీవీ నర్సింహారావు, మర్రి చెన్నారెడ్డి మాదిరిగా రేవంత్ బీసీలకు మద్దతు పలికారని, అసెంబ్లీలో బీసీలకు కల్పించాల్సిన రిజర్వేషన్లపై చర్చించి తీర్మానాన్ని కేంద్రానికి పంపారని గుర్తు చేశారు. తెలంగాణ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని కేంద్రంతో ఆమోదింపజేసేందుకు రాష్ట్రం నుంచి గెలిచి న బీజేపీ దద్దమ్మలు కృషి చేయలేదని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో యావత్ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని, ప్రధాని మోదీ చేపట్టిన కులగణన తూతూ మంత్రంగా చేఁడుతున్నారని విమర్శించారు. ఓబీసీ అని చెప్పుకొనే మోదీ నమ్మకద్రోహి అని, బీసీలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు.

ఏపీ గృహ నిర్మాణం దేశానికే రోల్ మోడల్

- రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం
- మరో 6 లక్షల ఇళ్ల మంజూరుకు కేంద్రమంత్రి హామీ

దేశానికే ఆదర్శం 3డీ ప్రింటింగ్ టెక్నాలజీ



అమరావతి,సామాన్యుడి అస్త్రం

ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ రంగంలో సరికొత్త అధ్యాయం మొదలైంది. అత్యాధునిక 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో వేగంగా, పటిష్టంగా, తక్కువ ఖర్చుతో ఇళ్లను నిర్మించే బృహత్తర కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2029 నాటికి రాష్ట్రంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదనే లక్ష్యంతో, ఏకంగా 9 లక్షల ఇళ్లను నిర్మించి పేదలకు పట్టాభిషేకం చేయాలని సంకల్పించింది. ఈ మహాయజ్ఞంలో భాగంగా గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని బుర్రిపాలెంలో రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఆదివారం శంకుస్థాపన చేశారు.

దేశానికే ఆదర్శం 3డీ ప్రింటింగ్ టెక్నాలజీ

ఈ గృహ నిర్మాణ యజ్ఞంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీ. దేశంలోనే తొలిసారిగా భారీ ఎత్తున ఈ సాంకేతికతను వినియోగిస్తున్నారు.

రామాయపట్నం రిఫైనరీకి కేంద్రం గ్రీన్ సిగ్నల్

- రూ.1.03 లక్షల కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్ట్ నిర్మాణం
- ఏటా 9 మిలియన్ టన్నుల పెట్రో ఉత్పత్తుల తయారీ లక్ష్యం
- నిర్మాణ, నిర్వహణ దశల్లో వేలాది మందికి ఉపాధి అవకాశాలు
- పాజెక్టులో గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధన జోన్లు ఏర్పాటు

అమరావతి,సామాన్యుడి అస్త్రం

ఆంధ్రప్రదేశ్‌లో మరో భారీ ప్రాజెక్టు నిర్మాణానికి మార్గం సుగమమైంది. నెల్లూరు జిల్లా రామాయపట్నం పోర్టు సమీపంలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) ప్రతిష్ఠాత్మకంగా నిర్మించతలపెట్టిన గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌కు కీలక అడుగు పడింది. ఈ భారీ ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖకు చెందిన నిపుణుల అంచనా కమిటీ (ఈఏసీ) పచ్చజెండా ఊపుతూ సిఫారసు చేసింది. ఈ అనుమతితో ప్రాజెక్టు నిర్మాణ పనుల ప్రారంభానికి ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి.



బీసీ జనాభా ఆధారంగా హక్కులు, సంక్షేమ పథకాలు కల్పించాలి

- తెలంగాణలో లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులతో కులగణన నిర్వహించాం
- బీసీల లెక్క తేలాల్సిందే!
- మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం

ఓబీసీ కులాల జనగణన చేపట్టాలనే డిమాండ్‌తో శంషాబాద్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించారు. టీపీసీసీ ఓబీసీ విభాగం చైర్మన్, ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బీసీ జనాభా ఆధారంగా హక్కులు, సంక్షేమ పథకాలు కల్పించాలని సభలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్(మాట్లాడుతూ.. తెలంగాణలో లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులతో కులగణన నిర్వహించామని తెలిపారు. కులగణన, బీసీల హక్కుల కోసం పోరాటాన్ని గ్రామస్థాయి నుంచి ప్రారంభించాలని పిలుపునిచ్చారు. 42 శాతం రిజర్వేషన్ల అంశంలో ఎదురవుతున్న అడ్డంకులపై కేంద్రంపై ఒత్తిడి పెంచాలని అన్నారు. బీసీల డిమాండ్ల సాధన కోసం రెండు దశల్లో కార్యాచరణ చేపట్టాలని పేర్కొన్నారు




కేబీఆర్ పార్క్ చుట్టూ హెచ్-సిటి ప్లాన్‌లో భారీ మార్పు

- కేబీఆర్ పార్క్ చుట్టూ మౌలిక సదుపాయాల ప్రణాళికలో మార్పు
- బహుళ ఫ్లైఓవర్ల స్థానంలో ఒకే భారీ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం
- పంజాగుట్ట ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు కారిడార్

హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం

హైదరాబాద్ నగరంలోని కేబీఆర్ నేషనల్ పార్క్ చుట్టూ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలనుకున్న హెచ్-సిటి (హైదరాబాద్ క్రియేటివ్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్) ఇన్‌ఫ్రా ప్రాజెక్టులో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కీలక మార్పులు చేసింది. గతంలో ప్రతిపాదించిన పలు ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల స్థానంలో ఒకే భారీ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని నిర్ణయించింది. పంజాగుట్ట-బంజారాహిల్స్ నుంచి జూబ్లీహిల్స్ వైపు రవాణా సౌకర్యాన్ని మరింత సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ కొత్త ప్రతిపాదనను ముందుకు తెచ్చింది.ఈ సవరించిన ప్రతిపాదనకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది.



ఏపీలో 'తల్లికి వందనం'

- సుమారు 3.29 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.13,000 జమ
- ఇప్పటికే ఆర్థిక శాఖ ఆమోదం.. సీఎంవో అనుమతి కోసం నిరీక్షణ
- వచ్చే వారం లేదా రెండు వారాల్లో నిధులు విడుదలయ్యే అవకాశం

అమరావతి,సామాన్యుడి అస్త్రం

ఆంధ్రప్రదేశ్‌లో 'తల్లికి వందనం' పథకం రెండో విడత నిధుల విడుదలకు మార్గం సుగమమైంది. లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు ఆర్థిక శాఖ ఆమోదం తెలపగా, ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) నుంచి తుది అనుమతి రావడమే మిగిలి ఉంది. సీఎంవో నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన వెంటనే నిధులను విడుదల చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.ఈ విడతలో భాగంగా అర్హులైన సుమారు 3.29 లక్షల మంది విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో రూ. 13,000 చొప్పున ప్రభుత్వం జమ చేయనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఈ జాబితాలో ఉన్నారు. వీరితో పాటు, గతంలో సాంకేతిక కారణాలు, ఇతర మార్పుల వల్ల డబ్బులు అందని వారికి కూడా ఈ విడతలో నిధులు అందించనున్నారు.అధికారులు ఇప్పటికే లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేసి తుది జాబితాను సిద్ధం చేశారు.నిధుల విడుదలకు సంబంధించిన ఫైల్‌కు ఆర్థిక శాఖ కూడా ఆమోదముద్ర వేసింది.

నేడు కడప జిల్లాలో చంద్రబాబు, పవన్ పర్యటన

- 'అమరజీవి జలధార' (జల్ జీవన్ మిషన్) పథకానికి శ్రీకారం
- రూ.30,156 కోట్ల వ్యయంతో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా

అమరావతి,(సామాన్యుడి అస్త్రం



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న 'అమరజీవి జలధార' (జల్ జీవన్ మిషన్) పథకానికి సోమవారం శ్రీకారం చుట్టనున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రేపు (అక్టోబరు 5) కడప జిల్లాలోని ప్రొద్దుటూరులో పర్యటించనున్నారు.

శ్రీవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

- తిరుమలలో కొనసాగుతున్న భక్తుల అధిక రద్దీ
- వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నిండి శిలాతోరణం వరకు చేరిన క్యూలైన్లు

అమరావతి,సామాన్యుడి అస్త్రం



తిరుమల క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది. శ్రీవారి దర్శనార్థం వచ్చిన యాత్రికులతో కొండపై రద్దీ వాతావరణం నెలకొంది. ఇవాళ వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోవడంతో, క్యూలైన్లు వెలుపలికి వచ్చి సుమారు కిలోమీటరు దూరంలోని శిలాతోరణం వరకు చేరాయి. ప్రస్తుతం స్వామివారి సర్వదర్శనానికి టోకెన్లు లేనివారికి) సుమారు 18 గంటల సమయం పడుతోందని అధికారులు అంచనా వేస్తున్నారు.

రామాయపట్నం రిఫైనరీకి కేంద్రం గ్రీన్ సిగ్నల్



మొదటి పేజి తరువాయి

సుమారు రూ.1,03,408 కోట్ల భారీ అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం రామాయపట్నం పోర్టు సమీపంలో దాదాపు 5,200 ఎకరాల భూమిని కేటాయించారు. ఏడాదికి 9 మిలియన్ టన్నుల (ఎంటీపీఏ) ఉత్పత్తి సామర్థ్యంతో దీనిని నిర్మిస్తారు. ఇందులో 5.4 మిలియన్ టన్నుల పెట్రోల్, డీజిల్, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ వంటి రవాణా ఇంధనాలతో పాటు, 3.2 మిలియన్ టన్నుల పెట్రోకెమికల్ ఉత్పత్తులను తయారు చేయాలన్నది లక్ష్యంపర్యావరణ పరిరక్షణకు ఈ ప్రాజెక్టులో పెద్దపీట వేస్తున్నారు. మొత్తం ప్రాజెక్టు ప్రాంగణంలో 30 శాతం, అంటే సుమారు 1,563 ఎకరాల విస్తీర్ణంలో పచ్చదనాన్ని (గ్రీన్ బెల్ట్) అభివృద్ధి చేయనున్నారు. పర్యావరణ నిర్వహణ ప్రణాళిక కోసం ప్రత్యేకంగా రూ.3,022 కోట్లు కేటాయించడం గమనార్హం. వీటితో పాటు గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధన జోన్లు, రామాయపట్నం పోర్టుతో అనుసంధానించిన మెరైన్ క్రూడ్ ఆయిల్ టెర్మినల్ కూడా ఈ ప్రాజెక్టులో భాగం కానున్నాయి.ఈ రిఫైనరీ ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారనున్నాయని, దక్షిణ భారతదేశంలోనే ఇది ఒక ప్రధాన ఇంధన, పెట్రోకెమికల్ హబ్‌గా ఎదుగుతుందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలో వేలాది మందికి, ఆ తర్వాత నిర్వహణ దశలోనూ వేల సంఖ్యలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని భావిస్తున్నారు. అనుమతుల ప్రక్రియ ఖరారైన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించేందుకు బీపీసీఎల్ సన్నాహాలు చేస్తోంది.

కేబీఆర్ పార్క్ చుట్టూ హెచ్-సిటి ప్లాన్‌లో భారీ మార్పు..

మొదటి పేజి తరువాయి

కొత్త ప్రతిపాదనకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ

ఐటీ కారిడార్ వైపు సిగ్నల్ ఫ్రీ ప్రయాణం కల్పించడమే లక్ష్యం


ఈ సవరించిన ప్రతిపాదనకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. మెట్రోపాలిటన్ ఏరియా, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎలివేటెడ్ కారిడార్ కోసం కొత్త డిజైన్లు, వ్యయ అంచనాలను సిద్ధం చేయాలని అధికారులను కమిటీ ఆదేశించింది.

కొత్త ప్రణాళిక ఇదే..

తాజా ప్రతిపాదన ప్రకారం, పంజాగుట్ట సమీపంలోని ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ ప్రాంతం వరకు సుమారు 4 కిలోమీటర్ల పొడవున ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తారు. దీని ద్వారా జూబ్లీహిల్స్, హైటెక్ సిటీ–మాదాపూర్ ఐటీ కారిడార్ వైపు వాహనదారులు ఎలాంటి సిగ్నల్స్ లేకుండా వేగంగా ప్రయాణించేందుకు వీలు కలుగుతుంది.

ప్రణాళిక మార్పునకు కారణాలు

కేబీఆర్ పార్క్ చుట్టూ హెచ్–సిటి ప్రాజెక్టులో ఇది ఒక ప్రధానమైన మార్పు. గతంలో పార్క్ చుట్టూ ఉన్న కీలక జంక్షన్ల వద్ద జీహెచ్ఎంసీ పలు స్టీల్ ఫ్లైఓవర్లు, డైరెక్షనల్ అండర్‌పాస్‌లను నిర్మించాలని ప్లాన్ చేసింది. ప్యాకేజీ ×, ×× కింద అంచనా వ్యయం మొదట రూ. 826 కోట్లు కాగా, తర్వాత అది రూ. 1,090 కోట్లకు పెరిగింది. అయితే, ఈ ఏడాది ఆగస్టులో కేబీఆర్ పార్క్ చుట్టూ క్లాక్‌వైజ్ వన్‌వే ట్రాఫిక్ విధానాన్ని ప్రవేశపెట్టారు. నిర్మాణ పనుల కోసం తాత్కాలికంగా మొదలుపెట్టిన ఈ విధానం వల్ల ట్రాఫిక్ కదలికలు మెరుగుపడినట్లు అధికారులు గుర్తించారు. దీంతో, తొలుత ప్రతిపాదించిన అన్ని గ్రేడ్ సెపరేటర్లు అవసరమా అనే దానిపై పునరాలోచనలో పడ్డారు.దీనికి తోడు, పాత ప్రాజెక్టుకు పర్యావరణ, న్యాయపరమైన చిక్కులు కూడా ఎదురయ్యాయి. కేబీఆర్ పార్క్ ఎకో–సెన్సిటివ్ జోన్ పరిధిలో చెట్ల నరికివేత, తరలింపుపై స్టే రావడంతో పనులు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలోనే జీహెచ్ఎంసీ తన ప్రణాళికను సవరించింది.ప్రస్తుతానికి స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపినప్పటికీ, ఇది తుది నిర్మాణ ప్రణాళిక కాదు. దీనికి సంబంధించిన పూర్తిస్థాయి ఇంజనీరింగ్ డిజైన్లు, సవరించిన వ్యయ అంచనాలు ఇంకా సిద్ధం కావాల్సి ఉంది. అనంతరం ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపి, ఈపీసీ కమిటీ, జీహెచ్ఎంసీ జనరల్ బాడీ ముందు ఉంచుతారు. ఈ మార్పులతో హైదరాబాద్‌లోని అతిపెద్ద రోడ్డు ఇన్‌ఫ్రా ప్రాజెక్టులలో ఒకటైన హెచ్–సిటి స్వరూపం గణనీయంగా మారనుంది.



తిరుమలలో కొనసాగుతున్న భక్తుల అధిక రద్దీ

మొదటి పేజి తరువాయి

తిరుమల క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది. శ్రీవారి దర్శనార్థం వచ్చిన యాత్రికులతో కొండపై రద్దీ వాతావరణం నెలకొంది. ఇవాళ వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోవడంతో, క్యూలైన్లు వెలుపలికి వచ్చి సుమారు కిలోమీటరు దూరంలోని శిలాతోరణం వరకు చేరాయి. ప్రస్తుతం స్వామివారి సర్వదర్శనానికి (ఘాణ టోకెన్లు లేనివారికి) సుమారు 18 గంటల సమయం పడుతోందని అధికారులు అంచనా వేస్తున్నారు.నిన్న శనివారం (అక్టోబర్ 3) ఒక్కరోజే 91,296 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో 32,805 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 5.06 కోట్లుగా నమోదైంది. టీటీడీ అధికారులు 4.67 లక్షల లడ్డూలను విక్రయించారు. అలాగే, సుమారు 3.19 లక్షల మంది భక్తులకు అన్నప్రసాదం అందించారు.రద్దీ కారణంగా భక్తుల సౌకర్యార్థం టీటీడీ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. క్యూలైన్లలో ఉన్నవారికి తాగునీరు, అల్పాహారం వంటివి అందిస్తున్నారు. వైద్య సేవలు అవసరమైన వారి కోసం అశ్విని ఆసుపత్రిలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శనివారం నాడు 4,516 మందికి వైద్య సేవలు అందించినట్టు అధికారులు తెలిపారు. భక్తులు సంయమనం పాటిస్తూ టీటీడీ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



దేశవ్యాప్తంగా కులగణన జరగాలి

మొదటి పేజి తరువాయి

కేసీఆర్ బీసీల వ్యతిరేకి అని, తెలంగాణను దోచుకున్నారని మండిపడ్డారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. 2039 వరకు కాంగ్రెస్సే అధికారంలో ఉంటుందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

దేశవ్యాప్తంగా కులగణన జరగాలి: పొన్నం

కులగణన కేవలం ఒక రాష్ట్రానికి సంబంధించిన అంశం కాదని, దేశంలోని బడుగు, బలహీన, వెనుక బడిన వర్గాల హక్కులకు సంబంధించినదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశవ్యాప్తంగా కులగణన జరగాలన్నది తమ ప్రధాన డిమాండ్ అని, గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు కులగణన కోసం ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమం, స్వాతంత్ర్య పోరాటం, నిజాం వ్యతిరేక పోరాటాల్లో ప్రజల ఐక్యతే విజయానికి కారణమైందని, అదే స్ఫూర్తితో ఇప్పుడు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కోసం ఐక్యంగా పోరాడాలన్నారు.కులగణన ఆధారంగా సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు, రాజకీయ ప్రాతినిధ్యం నిర్ణయించే అవకాశముంటుందని, కేంద్రం రాజ్యాంగ బద్ధమైన అధికారాలను వినియోగించి దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలని డిమాండ్ చేశారు. కులగణన కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో జరుగుతున్న పోరాటానికి తెలంగాణ నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీ విభాగం చైర్మన్ వీర్లపల్లి శంకర్, ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, ఓబీసీ జాతీయ నేత లేక్‌రాం సాహు, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, మాజీ ఎంపీ మధుయాష్కీ, పలువురు బీసీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

ఏపీలో 'తల్లికి వందనం'.. రెండో విడతకు రంగం సిద్ధం

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఈ జాబితాలో ఉన్నారు. వీరితో పాటు, గతంలో సాంకేతిక కారణాలు, ఇతర మార్పుల వల్ల డబ్బులు అందని వారికి కూడా ఈ విడతలో నిధులు అందించనున్నారు.అధికారులు ఇప్పటికే లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేసి తుది జాబితాను సిద్ధం చేశారు. నిధుల విడుదలకు సంబంధించిన ఫైల్‌కు ఆర్థిక శాఖ కూడా ఆమోదముద్ర వేసింది. ప్రస్తుతం ఈ ఫైల్ సీఎంవో వద్ద తుది ఆమోదం కోసం ఉంది. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అనుమతి లభించిన వెంటనే, ఒకటి రెండు వారాల్లో లేదా వచ్చే వారంలోనే నిధులు జమ అయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ నేపథ్యంలో, లబ్ధిదారులు తమ బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ అయ్యిందా లేదా, ఈ-కేవైసీ పూర్తయిందా అనే వివరాలను సరిచూసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. విద్యార్థి, తల్లి ఆధార్ వివరాలు, బ్యాంకు ఖాతా, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ వంటివి సరిగ్గా ఉంటే నిధులు ఎలాంటి ఆటంకాలు లేకుండా సకాలంలో జమ అవుతాయని వారు స్పష్టం చేశారు.

ఏపీ గృహ నిర్మాణం దేశానికే రోల్ మోడల్

మొదటి పేజి తరువాయి

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ, రూర్కీలోని సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీబీఆర్ఐ) సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం బుర్రిపాలెంలో రూ.14 కోట్ల వ్యయంతో 177 ఇళ్లను పైలట్ ప్రాజెక్టుగా నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్టును సందర్శించిన సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి చౌహాన్‌లకు అధికారులు టెక్నాలజీ గురించి వివరించారు. ఈ విధానంలో కేవలం 10 రోజుల్లోనే ఒక ఇంటి నిర్మాణం పూర్తి చేయవచ్చని, ఇది ఎంతో పటిష్టంగా ఉంటుందని తెలిపారు. ఈ ఇళ్లలో బయటి వాతావరణంతో పోలిస్తే ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుందని, ఇది పేదలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో చేపడుతున్న ఈ 3డీ గృహ నిర్మాణం దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తుందని శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రశంసించారు.

9 లక్షల ఇళ్లకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

అనంతరం జరిగిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. పేదలకు సొంతిల్లు వారి ఆత్మగౌరవాన్ని పెంచుతుందని, ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. రాష్ట్రానికి సాధారణ కోటా కింద 75 వేల ఇళ్లు మాత్రమే ఉండగా, తన విజ్ఞప్తి



మేరకు కేంద్రం 3 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని చెప్పారు. ఈ 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేలోపే మరో 3 లక్షలు, వచ్చే ఏడాది ఇంకో 3 లక్షల ఇళ్లను మంజూరు చేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని, మొత్తంగా 9 లక్షల ఇళ్లకు కేంద్రం సహకరిస్తోందని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో 6 లక్షల ఇళ్లను రద్దు చేశారని, నివాసయోగ్యం కాని ప్రదేశాల్లో స్థలాలు ఇచ్చి పేదలను మోసం చేశారని విమర్శించారు.

ప్లైనింగ్ ఆంధ్రాగా ఏపీ: శివరాజ్‌సింగ్ చౌహాన్

కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ.. విజనరీ నేత చంద్రబాబు నాయకత్వంలో ఏపీ ఇక "ప్లైనింగ్ ఆంధ్రా, అడ్వాన్స్‌డ్ ఆంధ్రా, అచీవింగ్ ఆంధ్రా"గా మారబోతోందని కొనియాడారు. పేదల సొంతింటి కలను నెరవేర్చాలన్న చంద్రబాబు సంకల్పం గొప్పదని ప్రశంసించారు. ప్రధాని మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఏపీ అభివృద్ధికి అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20 వేలు అందిస్తున్నారని, రాష్ట్రంలోని అక్కచెల్లెళ్లు, అన్నదమ్ములు సుఖంగా ఉండాలనే విధానంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి చౌహాన్.. ఒక లబ్ధిదారురాలి ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి, వారికి నూతన వస్త్రాలు అందించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించి మొక్కలు నాటారు. వేదికపై లక్ష్మీ అనే మహిళకు ఇంటి పట్టాను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

నేడు కడప జిల్లాలో చంద్రబాబు, పవన్ పర్యటన

మొదటి పేజి తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా 27.36 లక్షల కొత్త కుళాయి కనెక్షన్లు ఇవ్వడమే లక్ష్యం

ప్రొద్దుటూరులో పథకం ప్రారంభించి, బహిరంగ సభలో ప్రసంగించనున్న నేతలు

అధికారిక షెడ్యూల్ ప్రకారం, సోమవారం ఉదయం 11:20 గంటలకు చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రొద్దుటూరులో జల్ జీవన్ మిషన్‌కు సంబంధించిన ప్రత్యేక శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విధానాలు, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలపై వారు ప్రజలకు వివరించే అవకాశం ఉంది. నేతల పర్యటన నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. ఇందుకోసం సుమారు రూ.30,156 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించింది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 27.36 లక్షల కొత్త గృహ కుళాయి కనెక్షన్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా



నిర్దేశించుకున్నారు. ముఖ్యంగా, తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడిచివెళ్లే గ్రామీణ మహిళల కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపడమే ఈ పథకం యొక్క ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం స్పష్టం చేసింది. టీడీపీ–జనసేన కూటమి ప్రభుత్వంలో ఇది ఒక కీలకమైన గ్రామీణ సంక్షేమ కార్యక్రమంగా నిలవనుంది.



40 రోజుల్లో 398 అక్రమ నిర్మాణాల కూల్చివేత

అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే చర్యలు కొనసాగుతున్నాయని సృజన తెలిపారు. గత 40 రోజుల్లో 16 సర్కిళ్ల పరిధిలో 398 అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు చెప్పారు. మూడు జోన్ల పరిధిలో నిర్వహించిన పరిశీలనల్లో సుమారు 2,700 భవనాలను గుర్తించినట్లు వెల్లడించారు. వాటిలో అనుమతి ఉన్నవి ఎన్ని, అనుమతి లేనివి ఎన్ని, అనుమతికి మించి అదనపు అంతస్తులు కట్టినవి ఎన్ని, నివాస అనుమతితో వాణిజ్య వినియోగం చేస్తున్నవి ఎన్ని అనే అంశాలను వర్గీకరిస్తున్నట్లు తెలిపారు. గురుకుల్ ట్రస్ట్, అయ్యప్ప సొసైటీ, టీఎన్జీవోస్ కాలనీ తదితర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలపై చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అంటే ఇకపై నోటీసు ఇచ్చారు తర్వాత మరిచిపోయారు అనే పరిస్థితి కాకుండా, గుర్తింపు నుంచి కూల్చివేత వరకు ఒకే విధానం అమలు చేయాలన్న దిశగా సీఎంసీ వెళ్తోందన్నారు.

అక్రమ నిర్మాణాలకు పన్నుతో పాటు భారీ జరిమానా

అనుమతులు లేకుండా లేదా అనుమతికి విరుద్ధంగా నిర్మించిన భవనాల విషయంలో సాధారణ పన్నుతో సరిపెట్టే పరిస్థితి ఉండదని కమిషనర్ సంకేతాలు ఇచ్చారు. అలాంటి భవనాలపై సాధారణ ఆస్తిపన్నుకు అదనంగా 25 శాతం నుంచి 300 శాతం వరకు జరిమానా విధించే అవకాశం ఉందని వివరించారు. కానీ జరిమానా చెల్లించడం అంటే అక్రమ నిర్మాణం క్రమబద్ధీకరించబడిందని భావించరాదని స్పష్టం చేశారు. ఇది అత్యంత కీలక అంశం. ఎందుకంటే గతంలో చాలామంది పెనాల్టీ పన్ను కడుతున్నాం కాబట్టి భవనం చట్టబద్ధమే అన్న భావనలో ఉండేవారు. ఇక ఆ అపోహకు కూడా తెరపడే అవకాశం ఉంది.

నివాస అనుమతితో స్కూల్, హాస్టల్?.. ఇక ప్రత్యేక తనిఖీలు

కార్పొరేట్ విద్యాసంస్థలు, ప్రైవేట్ హాస్టళ్ల విషయంలో కూడా సీఎంసీ ప్రత్యేక దృష్టి పెట్టనుంది. నివాస అవసరాల కోసం అనుమతి తీసుకున్న భవనాల్లో కమర్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, విద్యాసంస్థలు అనుమతించిన వినియోగానికి అనుగుణంగా నడుస్తున్నాయని, ప్రైవేట్ హాస్టళ్లకు అవసరమైన భవన అనుమతులు ఉన్నాయా? అనే అంశాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టనున్నట్లు కమిషనర్ వెల్లడించారు. భవనానికి ఒక వినియోగానికి అనుమతి తీసుకుని మరో వినియోగం చేస్తే అది నిబంధనలకు విరుద్ధమవుతుందని ఆమె స్పష్టం చేశారు. ప్రత్యేకంగా విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉండే కార్పొరేట్ విద్యాసంస్థలు, హాస్టళ్ల విషయంలో భవన భద్రత, అనుమతులు, వినియోగ స్వరూపం వంటి అంశాలు కీలకంగా మారనున్నాయి.

సీఎంసీ పాలనలో
కొత్త అధ్యాయం..

పన్ను నుంచి అక్రమ కట్టడాల దాకా కఠిన నిబంధనలు

మీడియాతో 'చిట్‌చాట్'లో కీలక అంశాలు వెల్లడించిన సీఎంసీ కమిషనర్ జి. సృజన

- మూడు కార్పొరేషన్లకు గెజిట్ విడుదల నేపథ్యంలో అమలు దిశగా వేగం
- ఆస్తిపన్ను లెక్కలు మారనున్నాయి.. 22-ఏ జాబితాలో అక్రమ భవనాలు..
- కార్పొరేట్ విద్యాసంస్థలు, ప్రైవేట్ హాస్టళ్లపై ప్రత్యేక తనిఖీలు
- క్యూర్ యాక్ట్ --2026 అమలుతో మున్సిపల్ పాలనలో కీలక మార్పులు
- 40 రోజుల్లో 398 అక్రమ నిర్మాణాల కూల్చివేత.. మూడు జోన్లలో 2,700 భవనాల పరిశీలన
- ఆస్తిపన్ను నుంచి పారిశుద్ధ్యం వరకు డిజిటల్ పర్యవేక్షణకు సీఎంసీ ప్రణాళిక

సామాన్యుడి అస్త్రం / సైబరాబాద్ బ్యూరో :

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇకపై మున్సిపల్ పాలన పాత పద్ధతిలో సాగబోదన్న సంకేతాలు స్పష్టమవుతున్నాయి. తాజాగా అమల్లోకి వచ్చిన క్యూర్ యాక్ట్ --2026కు అనుగుణంగా మూడు కార్పొరేషన్లకు ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిన నేపథ్యంలో, ఆ చట్టంలోని నిబంధనలను క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు సీఎంసీ సిద్ధమవుతోంది. ఆస్తిపన్ను లెక్కింపు నుంచి అక్రమ నిర్మాణాల కూల్చివేత వరకు, చెత్త సేకరణ నుంచి భవన వినియోగ నిబంధనల వరకు అనేక అంశాల్లో మార్పులు రానున్నట్లు సీఎంసీ కమిషనర్ జి. సృజన మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో స్పష్టం చేశారు. ఆమె వెల్లడించిన అంశాలను చూస్తే.. ఇక మున్సిపల్ పాలనలో 'అనుమతి తీసుకోకుండా కట్టి తర్వాత చూసుకుందాం', 'నివాస అనుమతితో వ్యాపారం నడిపేద్దాం', 'చెత్త సేకరణకు విడిగా డబ్బులు ఇస్తే సరిపోతుంది' అనే పాత పద్ధతులకు క్రమంగా తెరపడే పరిస్థితి కనిపిస్తోంది.

ఆస్తిపన్ను లెక్కే మారనుంది

క్యూర్ యాక్ట్ అమలులో అత్యంత కీలకమైన అంశాల్లో ఆస్తిపన్ను విధానం ఒకటి. ఇప్పటివరకు అద్దె విలువ, విస్తీర్ణం తదితర అంశాల ఆధారంగా పన్ను లెక్కించే విధానం అమల్లో ఉండగా ఇక భూమి, భవనం మార్కెట్ విలువ ఆధారంగా పన్ను నిర్ణయించే క్యాపిటల్ వాల్యూ విధానం వైపు అడుగులు పడుతున్నట్లు కమిషనర్ వివరించారు. ఈ విధానంలో నివాస భవనాలకు 0.15 శాతం, వాణిజ్య లేదా ఇతర భవనాలకు 0.75 శాతంఖాళీ స్థలాలకు 0.50 శాతం, వంటి రేట్లతో లెక్కించే ప్రతిపాదనలు ఉన్నట్లు వెల్లడించారు. అయితే కొత్త విధానం అమల్లోకి వచ్చిన వెంటనే ప్రజలపై భారీ భారం పడకుండా ఏడాదికి గరిష్ఠంగా 10 శాతం వరకు మాత్రమే పన్ను పెంపు ఉండేలా పరిమితి పెట్టే విధానం ఉంటుందని పేర్కొన్నారు. అంటే మార్కెట్ విలువ పెరిగిందని ఒక్కసారిగా పన్ను రెట్టింపు లేదా మూడింతలు అయ్యేలా కాకుండా దశలవారీగా పెంపు ఉండే అవకాశం ఉంది.

అక్రమ కట్టడమా?.. 22-ఏ జాబితాలోకి!

అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలపై ఇక కేవలం నోటీసులు, కూల్చివేతలతోనే ఆగకుండా సెక్షన్ 22-ఏ నిషేధిత జాబితాలో చేర్చే అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు కమిషనర్ వెల్లడించారు. క్యూర్ యాక్ట్ --2026 ప్రకారం అనుమతి లేని నిర్మాణాలను నిషేధిత జాబితాలోకి తీసుకెళ్లే వీలుందని ఆమె వివరించారు. ఒకసారి ఆస్తి 22-ఏ పరిధిలోకి వెళ్తే దాని రిజిస్ట్రేషన్, క్రయవిక్రయాలు, బదలాయింపులపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఇప్పటివరకు చాలాచోట్ల ముందుగా నిర్మాణం పూర్తి చేసి.. తర్వాత అనుమతులు, క్రమబద్ధీకరణ కోసం ప్రయత్నించే ధోరణి కనిపించేది. ఇక అలాంటి వారికి ఇది గట్టి హెచ్చరికగా మారనుంది. అనుమతి లేకుండా నిర్మాణం చేస్తే ఏదో ఒక దశలో అది అధికారుల దృష్టికి వస్తుంది. అప్పుడు చర్యలు తప్పవు అన్న సందేశాన్ని కమిషనర్ స్పష్టంగా ఇచ్చారు.

40 రోజుల్లో 398 అక్రమ నిర్మాణాల కూల్చివేత

అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే చర్యలు కొనసాగుతున్నాయని సృజన తెలిపారు. గత 40 రోజుల్లో 16 సర్కిళ్ల పరిధిలో 398 అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు చెప్పారు. మూడు జోన్ల పరిధిలో నిర్వహించిన పరిశీలనల్లో సుమారు 2,700 భవనాలను గుర్తించినట్లు వెల్లడించారు. వాటిలో అనుమతి ఉన్నవి ఎన్ని, అనుమతి లేనివి ఎన్ని, అనుమతికి మించి అదనపు అంతస్తులు కట్టినవి ఎన్ని, నివాస అనుమతితో వాణిజ్య వినియోగం చేస్తున్నవి ఎన్ని అనే అంశాలను వర్గీకరిస్తున్నట్లు తెలిపారు. గురుకుల్ ట్రస్ట్, అయ్యప్ప సొసైటీ, టీఎన్జీవోస్ కాలనీ తదితర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలపై చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అంటే ఇకపై నోటీసు ఇచ్చారు తర్వాత మరిచిపోయారు అనే పరిస్థితి కాకుండా, గుర్తింపు నుంచి కూల్చివేత వరకు ఒకే విధానం అమలు చేయాలన్న దిశగా సీఎంసీ వెళ్తోందన్నారు.


అక్రమ నిర్మాణాలకు పన్నుతో పాటు భారీ జరిమానా

అనుమతులు లేకుండా లేదా అనుమతికి విరుద్ధంగా నిర్మించిన భవనాల విషయంలో సాధారణ పన్నుతో సరిపెట్టే పరిస్థితి ఉండదని కమిషనర్ సంకేతాలు ఇచ్చారు. అలాంటి భవనాలపై సాధారణ ఆస్తిపన్నుకు అదనంగా 25 శాతం నుంచి 300 శాతం వరకు జరిమానా విధించే అవకాశం ఉందని వివరించారు. కానీ జరిమానా చెల్లించడం అంటే అక్రమ నిర్మాణం క్రమబద్ధీకరించబడిందని భావించరాదని స్పష్టం చేశారు. ఇది అత్యంత కీలక అంశం. ఎందుకంటే గతంలో చాలామంది పెనాల్టీ పన్ను కడుతున్నాం కాబట్టి భవనం చట్టబద్ధమే అన్న భావనలో ఉండేవారు. ఇక ఆ అపోహకు కూడా తెరపడే అవకాశం ఉంది.

చెత్త సేకరణకు 3,500--4,000 ఈ-వాహనాలు



పారిశుద్ధ్య వ్యవస్థలో మరో పెద్ద మార్పుగా 3,500 నుంచి 4,000 వరకు ఎలక్ట్రిక్ వాహనాలను తీసుకురావాలని సీఎంసీ ఆలోచిస్తుందని చెత్త సేకరణ, రవాణా కోసం పెద్ద సంఖ్యలో ఈ వాహనాలను వినియోగించడం ద్వారా ఇంధన వ్యయం తగ్గడంతో పాటు కాలుష్యాన్ని తగ్గించవచ్చని అధికారులు భావిస్తున్నారు. సీఎంసీ పరిధి విస్తృతంగా ఉండటంతో ప్రతి కాలనీ, బస్తీ, గేటెడ్ కమ్యూనిటీ వరకు సమయానికి చెత్త సేకరణ జరగాలంటే వాహనాల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని కమిషనర్ వివరించారు.



'వన్ డే--వన్ వార్డ్'.. 1,881 సమస్యల గుర్తింపు

ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగి ఫిర్యాదులు చేయాల్సిన పరిస్థితిని తగ్గించేందుకు వన్ డే--వన్ వార్డ్ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు కమిషనర్ సృజన తెలిపారు. ఇప్పటివరకు ఈ కార్యక్రమంలో 1,881 సమస్యలను గుర్తించినట్లు, అందులో 423 సమస్యలను పరిష్కరించినట్లు వెల్లడించారు. మరో 712 సమస్యలు పెండింగ్‌లో ఉండగా, 473 పనులు పురోగతిలో ఉన్నట్లు చెప్పారు. రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు, పారిశుద్ధ్యం, ఆక్రమణలు, మౌలిక వసతులు తదితర అంశాలను అధికారులు నేరుగా వార్డుల్లోకి వెళ్లి గుర్తించే విధానమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

కార్యాలయంలో కూర్చుని కాదు.. క్షేత్రస్థాయిలో పాలన

సీఎంసీ కొత్తగా ఏర్పడిన నేపథ్యంలో ప్రజలకు చేరువైన పాలన అందించడమే లక్ష్యమని కమిషనర్ పేర్కొన్నారు. ఫిర్యాదు వచ్చిన తర్వాత స్పందించడం కాకుండా, అధికారులు ముందుగానే సమస్యలను గుర్తించాలన్నదే 'వన్ డే--వన్ వార్డ్' ఉద్దేశమని వివరించారు. ప్రతి వార్డులో మౌలిక వసతుల స్థితి, పారిశుద్ధ్యం, రోడ్లు, అక్రమ ఆక్రమణలు, భవన నిర్మాణాలు వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించే వ్యవస్థను రూపొందిస్తున్నట్లు చెప్పారు.

రోడ్లు, ఫుట్‌పాత్‌లలో కొత్త సాంకేతికత

పట్టణ మౌలిక వసతుల్లో కొత్త సాంకేతికతను ఉపయోగించేందుకు కూడా సీఎంసీ ప్రయత్నిస్తోంది. వ్యర్థ పదార్థాలతో రోడ్లు, ఫుట్‌పాత్‌ల నిర్మాణం, వేస్ట్ టైర్ల వినియోగం, పర్యావరణహిత నిర్మాణ పద్ధతులు వంటి అంశాలపై ప్రయోగాలు చేస్తున్నట్లు కమిషనర్ వివరించారు. కొత్త ఆవిష్కరణలను అమలు చేసేందుకు వివిధ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకునే ప్రక్రియ జరుగుతోందని తెలిపారు.

గ్రీన్ బిల్డింగ్.. నెట్ జీరోపై దృష్టి

భవిష్యత్ నిర్మాణాల్లో గ్రీన్ బిల్డింగ్, నెట్ జీరో బిల్డింగ్ విధానాలను ప్రోత్సహించనున్నట్లు కమిషనర్ వెల్లడించారు. నీటి వినియోగం, విద్యుత్ వినియోగం, వర్షపు నీటి సంరక్షణ, వ్యర్థ నిర్వహణ, పర్యావరణహిత నిర్మాణ పదార్థాల వినియోగం వంటి అంశాలను భవిష్యత్తులో మరింత ప్రాధాన్యంతో చూడనున్నట్లు తెలిపారు. వేగంగా విస్తరిస్తున్న సైబరాబాద్ ప్రాంతంలో భవన నిర్మాణం మాత్రమే కాకుండా, ఆ నిర్మాణం నగరంపై ఎంత భారం పెడుతోంది అన్నది కూడా పరిగణనలోకి తీసుకునే విధానానికి మారాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు.

గెజిట్ నుంచి గ్రౌండ్ వరకు.. ఇప్పుడు అసలు పరీక్ష

ప్రభుత్వం మూడు కార్పొరేషన్లకు క్యూర్ యాక్ట్ అమలు దిశగా గెజిట్ విడుదల చేసిన నేపథ్యంలో సీఎంసీ ముందున్న సవాలు చిన్నది కాదు. ఒకవైపు వేల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు.. మరోవైపు వేగంగా పెరుగుతున్న జనాభా.. ట్రాఫిక్, చెత్త, రోడ్లు, డ్రైనేజీ, విద్యాసంస్థలు, హాస్టళ్లు, ఆస్తిపన్ను వంటి ఎన్నో అంశాలు ఒకదానితో మరొకటి ముడిపడి ఉన్నాయి. కమిషనర్ వెల్లడించిన ప్రణాళికలు కాగితంపై చూస్తే బలంగానే ఉన్నాయి. కానీ ప్రజలకు కావాల్సింది ప్రకటనలు కాదు.. క్షేత్రస్థాయిలో ఒకే నిబంధన అందరికీ సమానంగా అమలు కావడం.

చెత్త సేకరణకు విడిగా డబ్బులు వద్దు.. ప్రతి ఇంటికి క్యూఆర్ కోడ్..

ఇంటింటి చెత్త సేకరణ విషయంలోనూ కమిషనర్ కీలక స్పష్టత ఇచ్చారు. పారిశుద్ధ్య సేవలకు సంబంధించిన రుసుము ఆస్తిపన్నులోనే వసూలు చేస్తున్నందున, చెత్త సేకరణ పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు విడిగా నగదు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. చాలాచోట్ల ఇంటింటి చెత్త సేకరణకు నెలవారీగా డబ్బులు తీసుకుంటున్న పరిస్థితులు ఉన్న నేపథ్యంలో ఈ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. సేవకు ఇప్పటికే పన్ను రూపంలో డబ్బు చెల్లిస్తుంటే అదే సేవకు మళ్లీ వ్యక్తిగతంగా వసూలు చేయడం సరైంది కాదన్న సంకేతాన్ని సీఎంసీ కమిషనర్ ఇచ్చారు. చెత్త సేకరణ వ్యవస్థను మరింత పారదర్శకంగా మార్చేందుకు క్యూఆర్ కోడ్ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థ తీసుకురావాలని యోచిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించారా, ఏ రోజు సేకరించారు, ఏ వాహనం వెళ్లింది, ఏ ప్రాంతంలో సేవ నిలిచిపోయింది అనే వివరాలను డిజిటల్‌గా ట్రాక్ చేసే విధానం అమలు చేయాలని ప్రణాళిక చేస్తున్నట్లు పేర్కొన్నారు. చెత్త తరలింపు కేంద్రాల్లో డిజిటల్ వెయ్‌బ్రిడ్జిలు ఏర్పాటు చేసి, ఎంత చెత్త వచ్చింది? ఎంత తరలించారు? అన్న లెక్కలను కూడా పర్యవేక్షించాలని భావిస్తున్నట్లు తెలిపారు.





చిన్న ఇంటిపై వెంటనే చర్యలు తీసుకుని.. పెద్ద అక్రమ నిర్మాణాలను వదిలేస్తే కొత్త చట్టం లక్ష్యం నెరవేరదు. నివాస అనుమతితో నడిచే చిన్న వ్యాపారాన్ని మూసివేసి.. పెద్ద కార్పొరేట్ సంస్థను వదిలేస్తే ప్రజల్లో నమ్మకం రాదు. అందుకే క్యూర్ యాక్ట్ అమలులో సీఎంసీకి ఇప్పుడు అత్యంత కీలకమైనది పారదర్శకత, సమాన అమలు, వేగవంతమైన చర్యలు. గెజిట్ వచ్చింది.. నిబంధనలు వచ్చాయి.. కమిషనర్ కార్యాచరణను ప్రకటించారు.

ఇక ప్రజలు చూస్తున్నది ఒక్కటే మాటల్లో చెప్పిన కఠిన పాలన క్షేత్రస్థాయిలోనూ కనిపిస్తుందా?

జిల్లాలోని 60వేల మంది విద్యార్థులకు అల్పాహార పంపిణీ లక్ష్యం

మునగాలలో రూ.9.60 కోట్లతో కమ్యూనిటీ కిచెన్ నిర్మాణం

రేపు శంకుస్థాపన చేయనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్

సూర్యాపేట, అక్టోబర్ 4 సామాన్యుడి అస్త్రం



జిల్లాలోని 1,029 ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదువుతున్న సుమా రు 60 వేల మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందించేందుకు మునగాల మ ండలంలో రూ. 9.60 కోట్లతో అత్యాధునిక కమ్యూనిటీ కిచెన్(ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీ కారం చుట్టింది. ఈ ప్రాజెక్టుకు రేపు (మంగళవారం) మధ్యాహ్నం 12 గంటలకు ఉప ము ఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిలు శంకుస్థాపన చేయనున్నారు.

మునగాలట్టమాధారం మధ్యలో..

సూర్యాపేట, కోదాడ మధ్యలో గల ము నగాల మండలంలోనీ జాతీయ రహదారి పక్కన, మునగాలమాధారం మధ్య ఎంపిక చేసిన స్థలంలో ఈ కేంద్రీకృత వంటశాలను నిర్మించనున్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులకు ఒకే కేంద్రం నుంచి ఆహారం తయారు చేసి, ప్యాకింగ్, రవా ణా, పంపిణీ చేసే వి ధంగా ప్రాజెక్టును రూ పొందిస్తున్నారు. అత్యాధునిక సదుపాయాలతో వంటశాలను ఏర్పాటు చేయనున్నారు.

సింగరేణి విరాళంతో:

కమ్యూనిటీ కిచెన్ నిర్మాణానికి సింగరేణి కంపెనీ రూ. 9.60 కోట్ల విరాళం అందించింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి చేసిన విజ్ఞప్తుల మేరకు సింగరేణి ఈ నిధులను సమకూర్చినట్లు తెలుస్తుంది. ఈ నిధులతో అత్యాధునిక సదుపాయాలతో వంటశాలను ఏర్పాటు చేయనున్నారు.

1,029 విద్యాసంస్థలకు ఆహార సరఫరా

హరేకృష్ణ మూవ్మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్ సహకారంతో ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నారు. జిల్లాలోని సుమారు 1,029 ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదువుతున్న దాదాపు 60 వేల మంది విద్యార్థులకు ప్రతిరోజూ ఉదయం అల్పాహారం తయారు చేసి సరఫరా చేయడం కమ్యూనిటీ కిచెన్ ప్రధాన ఉద్దేశం. అవసరాన్ని బట్టి ఎంపిక చేసిన కొన్ని జూనియర్ కళాశాలలకు మధ్యాహ్న భోజనం అందించే అంశాన్ని కూడా ప్రణాళికలో చేర్చడం గమనించదగిన విషయం.

నాణ్యత, పరిశుభ్రతలకు ప్రాధాన్యం

ఆహార నాణ్యత, పోషక విలువలు, పరిశుభ్రత, సురక్షిత నిర్వహణకు ప్రత్యేక ప్రాధా న్యతను ఇస్తూ ఈ కమ్యూనిటీ కిచెన్ ను ని ర్మించనున్నారు. ఈ వంటశాలలో ఆహార త యారీ, ప్యాకింగ్, రవాణా, పంపిణీ కోసం స మగ్ర వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. వి ద్యార్థులకు పాఠశాల వేళల్లో పోషకాహారం అందించడం ద్వారా వారి సంక్షేమానికి తో డ్పడేలా దీనిని రూపొందిస్తున్నారు.

పనులపై మంత్రి పర్యవేక్షణ

కమ్యూనిటీ కిచెన్ నిర్మాణం, నిర్వహణ, ఆహార తయారీ, విద్యాసంస్థలకు సరఫరా వంటి అంశాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వయంగా పర్యవేక్షించనున్నారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి, సంబంధిత అధికారులు, అమలు భాగస్వాములతో సమన్వయం చేస్తూ ప్రాజెక్టు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటామని వారే చెబుతుండటం గమనార్హం. ఈ వంటశాల నిర్మాణం పూర్తయిన తర్వాత ఇక్కడ నుండే జిల్లాలోని వేలాది మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందనుంది.

నాణ్యమైన ఆహారం అందించడమే లక్ష్యం

ఏవ్యక్తి ఎదుగుదలకైనా తోడ్పడేది విద్యనే. విద్యకు ఉన్న విలువను గుర్తించే ఈ ప్రభుత్వం విద్యార్థుల ఎదుగుదలకు తగిన ప్రాధాన్యతను ఇస్తుంది. అందులో భాగంగానే విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించడంతో పాటు నాణ్యమైన ఆహారం అందించడమే లక్ష్యంగా అత్యాధునిక సదుపాయాలతో ఈ వంటశాలను ఏర్పాటు చేస్తున్నాం. ఇక్కడ నుండే జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలకు అల్పాహారం అందిస్తాం. విద్యార్థులకు నేరుగా ప్రయోజనం చేకూర్చే ఈ కార్యక్రమానికి సహకరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సింగరేణి కంపెనీకి కృతజ్ఞతలు.

ఖర్గే వ్యాఖ్యలు ప్రజల విచక్షణను అవమానించడమే



హైదరాబాద్, అక్టోబరు 4సామాన్యుడి అస్త్రం

దేశంలో జరిగిన ఎన్నికలన్నీ బూటకమని, వాటిని రద్దు చేయాలని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన ప్రకటన దేశ పౌరుల విచక్షణను అవమానించడమేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. వ్యవస్థలను బలహీనపరచి తద్వారా దేశ సమగ్రతకు భంగం కలిగించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రాహుల్‌గాంధీ, ప్రకాశ్‌రాజ్ లాంటి వారు రాజ్యాంగబద్ధమైన సంస్థలపై ప్రజలకున్న విశ్వాసాన్ని దెబ్బతీసేందుకు కుట్ర పన్నుతున్నారని దుయ్యబట్టారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు.ప్రధాని పదవి కేవలం నెహ్రూ-గాంధీ కుటుంబానికి మాత్రమే సొంతమనే రాచరికపు అహంకారంతో ఉన్న కాం గ్రెస్ పార్టీ, ఒక చాయ్‌వాలా వరసగా మూడోసారి ప్రధాని కావడాన్ని జీర్ణించుకోలేకపోతోంది. వరస ఓటములను తట్టుకోలేక ప్రజాతీర్పును అవమానిస్తోంది' అని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సర్'పై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణల్లో నిజంలేదని రాంచందర్‌రావు అన్నారు. ఈ ప్రక్రియను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగమే నిర్వహిస్తోందన్న విషయాన్ని గుర్తించాలని కాంగట?స్రకు సూచించారు. దమ్ముంటే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి, ఎన్నికల్లో గెలవాలని కాంగట?స్రకు బీజేపీ ఎంపీ డీకే అరుణ సవాల్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎ?సలు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతూ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయని మండిపడ్డారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికలో ఓటమిభయంతోనే కాంగ్రెస్ నేతలు ఎన్నిక జరగకుండా పిటిషన్ వేయించారని ఆరోపించారు.

ప్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డ్స్



హైదరాబాద్, అక్టోబర్ 4 సామాన్యుడి అస్త్రం

హైదరాబాద్ హెచ్ఐసీసీ నోవాటే ల్‌లో రౌండ్ టేబుల్ ఇండియా ఆధ్వర్యంలో ప్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డ్స్ 7వ ఎడిషన్ ఘనంగా జరిగింది. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్, నటుడు తనికెళ్ల భరణి హాజరయ్యారు. క ళలు, విద్య, ఎంటర్టైన్మెంట్, హెల్త్‌కేర్, స్పో ర్ట్స్ సహా 17 రంగాల్లో ప్రతిభ కనబరిచిన వ్య క్తులు, సంస్థలను అవార్డులతో సత్కరించా రు.రౌండ్ టేబుల్ ఇండియా 148 చైర్మన్ క వల్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ.. అవార్డుల ద్వారా సమకూరే నిధులను తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి వినియోగిస్తున్నామన్నారు. స్కూళ్లల్లో భవనాలు, తరగ తి గదులు, విద్యా సదుపాయాల మెరుగుదలకు కృషి చేస్తున్నామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఫ్రీడమ్ త్రూ ఎడ్యుకేషన్' కార్యక్రమం ద్వారా గ్రామీ ణ, వెనుకబడిన ప్రాంతాల్లోని చిన్నారులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించేందుకు రౌండ్ టేబుల్ ఇండియా చేస్తున్న కృ షిని అభినందించారు. సైనా నెహ్వాల్ మాట్లాడుతూ..డాక్టర్ అవుతానని అమ్మతో ఎన్నో సార్లు గొడవపడేదాన్నని.. చివరికి అమ్మే గెలిచిందనుకుంటానని సరదాగా వ్యాఖ్యానించా రు. 25 ఏళ్ల బ్యాడ్మింటన్ ప్ర యాణంలో ఎన్నో కలలను సాకారం చేసుకున్నానన్నా రు. తెలంగాణ తనను సైనా నె హ్వాల్‌గా తీర్చిదిద్దిందని చెప్పుకోవడం గర్వంగా ఉందన్నా రు. తనకు అవార్డు అందించిన నిర్వాహకులకు సైనా నెహ్వాల్ కృతజ్ఞత లు తెలిపారు.

గుజరాత్ 'చింతన్‌శివిర్'కు మంత్రి కోమటిరెడ్డి



రాజకీయాలకతీతంగా గడ్కరీ సహకరిస్తున్నారని ప్రశంస

న్‌హెచ్‌ఏఐ చైర్మన్‌తో భేటీ.. రాష్ట్రంలోని ప్రాజెక్టులపై చర్చ

హైదరాబాద్, అక్టోబరు 4 సామాన్యుడి అస్త్రం

: గుజరాత్ రాష్ట్రంలోని నర్మదా జిల్లా ఎక్తానగర్‌లో స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద సోమ, మంగళవారాల్లో జరిగే 'చింతన్ శివిర్-2026'కు రాష్ట్రం నుంచి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరుకానున్నారు. ఆదివారం మధ్యాహ్నమే ఆర్ అండ్ బీ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి విక్ష?సరాజ్, సీఈలు బి.వి.రావు, వసంత్‌నాయక్, ధర్మారెడ్డి ఇతర అధికారుల బృందంతో కలిసి మంత్రి గుజరాత్‌కు వెళ్లారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అధ్యక్షతన కేంద్ర ఉపరితల రోడ్డు, రవాణా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ చింతన్ శివిర్ వర్క్షు?పను నిర్వహించనున్నారు. ఇందులో పీఎం గతిశక్తి, పలు ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల్లో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంపై చర్చిస్తారు. చింతన్ శివిర్‌కు వెళ్లడానికి ముందుగా మంత్రి కోమటిరెడ్డి.. సీఎం రేవంత్‌తో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా సీఎం.. మంత్రితో పలు కీలక ప్రాజెక్టుల నిర్మాణ అంశాలపై చర్చించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలోని పలు ప్రాజెక్టులపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో.. మంత్రి కోమటిరెడ్డి చర్చించనున్నారు. కాగా చింతన్‌శివిర్ కార్యక్రమ ప్రాంగణానికి చేరుకున్న వెంటనే మంత్రి భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) చైర్మన్ సంతోష్ యాదవ్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులు, వాటి పురోగతిపై చర్చించారు. కాగా గుజరాత్ చేరుకున్న తరువాత మంత్రి కోమటిరెడ్డి స్థానిక మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రమంత్రి గడ్కరీ దేశంలో రహదారుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా గడ్కరీ రాష్ట్రాలకు సహకరిస్తున్నారని ప్రశంసించినట్లు మంత్రి కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది.


తెలంగాణలో హఠాత్తుగా మారిన వాతావరణం.. రెండురోజులు భారీ వర్ష సూచన.. పలు జిల్లాలకు హెచ్చరికలు!

హైదరాబాద్, అక్టోబర్ 4 సామాన్యుడి అస్త్రం

తెలంగాణ రాష్ట్రంలో వాతావరణం అకస్మాత్తుగా రూపురేఖలు మార్చుకుంటోంది. భానుడి ప్రతాపంతో పాటు స్థానిక వాతావరణ మార్పుల కారణంగా రాబోయే కొద్ది రోజుల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ అకాల వర్ష సూచనల నేపథ్యంలో క్షేత్రస్థాయిలోని రైతాంగం, గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాల సమయంలో అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.

ఉత్తర, తూర్పు తెలంగాణకు ఎల్లో అలర్ట్.. ఈదురు గాలుల ముప్పు:

ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం,



ఖమ్మం జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. వర్షం పడే సమయంలో గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. వేగవంతమైన గాలుల వల్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలే ప్రమాదం ఉన్నందున వర్షం సమయంలో బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని, చెట్ల కింద ఆశ్రయం పొందవద్దని సూచించారు.

మిగిలిన జిల్లాల్లో పాడి వాతావరణం.. పిడుగుల పట్ల జాగ్రత్త:

వర్ష ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాలు మినహా రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉంటుందని నివేదిక పేర్కొంది. అయితే కొన్ని చోట్ల ఆకాశం పాక్షికంగా మేఘావృతమై తేలికపాటి చిరుజల్లులు పడే అవకాశం ఉంది. పిడుగులు పడే ముప్పు ఉన్నందున పొలాల్లో పనిచేసే రైతులు, పశువుల కాపరులు సురక్షితమైన కాంక్రీట్ భవనాల నీడలోకి వెళ్లాలని అధికారులు కోరారు. మారిన ఈ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తగిన జాగ్రత్తలు తీసుకోవడం శ్రేయస్కరమని హెచ్చరించారు.

ఎస్ఎల్బీసీ సొరంగం పనుల్లో క్లిష్ట దశ పూర్తి

బలహీన శిలల మండలం అధిగమించిన తవ్వకాలు

79% పనులు కంప్లీట్

2028 జూన్ నాటికి నీరందించేలా కార్యాచరణ: - మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 4 సామాన్యుడి అస్త్రం

శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్బీసీ) సొరంగం పనుల్లో అత్యంత క్లిష్టమైన షియర్ జోన్‌ను దాటడంతో కీలక ముందడుగు పడిందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో బలహీన శిలల మండలాన్ని సురక్షితంగా అధిగమించామని, తద్వారా పనుల్లో వేగం పెంచేందుకు మార్గం సుగమమైందన్నారు.అదనపు యంత్రాలను రంగంలోకి దించి, తవ్విన రాళ్లు, మట్టిని బయటకు ఎప్పటికప్పుడు బయటకు తరలించా లని ఆదేశించారు. కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కీలక నీటిపారుదల ప్రాజెక్టు ఎస్ఎల్బీసీ పనులపై ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో మంత్రి ఆదివారం సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. సొరంగం పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, అదనపు యంత్రాల వినియోగంపై చర్చించారు.ఈ ప్రాజెక్టు ద్వారా మెట్ట ప్రాంతాలకు 30 టీఎంసీలకు పైగా నీరందించి, ఏళ్లుగా నెలకొన్న సాగునీటి తీర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. 2028 జూన్ నాటికి నీటిని అందించేందుకు పక్కా కార్యాచరణ రూపొందించాలని, పనులను నిరంతరం పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు. గడిచిన ఐదారు నెలల్లో సొరంగం పనులు 700 మీటర్ల మేర ముందుకు సాగినట్లు ప్రాజెక్టు బృందం మంత్రికి వివరించింది.అవుట్ లెట్ వైపు సుమారు 4,50 మీటర్లు, ఇన్‌లెట్ వైపు 250 మీటర్ల మేర పనులు పూర్తయినట్లు తెలిపింది. మొత్తం 43.968 కిలోమీటర్ల ప్రధాన సొరంగం పనులు సుమారు 79 శాతం పూర్తయ్యాయని, మరో 9.1 కిలో మీటర్ల మేర తవ్వకాలు మిగిలి ఉన్నాయని వివరించింది. అత్యంత క్లిష్టమైన షియర్ జోన్‌ను దాటడం ప్రాజెక్టు నిర్మాణంలో కీలక మైలురాయిగా పేర్కొన్నారు. అధికారులు, కార్మికుల కృషిని మంత్రి ప్రశంసించారు. ఇదే పురోగతిని కొనసాగిస్తూనూ సొరంగంలో 20 కిలో మీటర్లకు పైగా లోపల పనిచేస్తున్న సిబ్బంది భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.



టన్నెల్ పనుల్లోనూ వేగం పెంచండి..

టన్నెల్1లో రెండు వైపుల నుంచి సాగుతున్న తవ్వకాలు 2028 మే లేదా జూన్ నాటికి కలిసే దశకు చేరుకుంటాయని మంత్రి ఉత్తమ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాన సొరంగంతోపాటు టన్నెల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఇతర అనుబంధ పనులను కూడా సకాలంలో పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. వీటిలో ఏ పని అసంపూర్తిగా ఉన్నా నీటి సరఫరాకు ఆటంకం కలుగుతుందని, అలాంటి పరిస్థితి రాకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని సూచించారు. సుమారు 7.1 కిలో మీటర్ల పొడవున్న టన్నెల్ సుదీర్ఘ విరామం తర్వాత లైనింగ్ పనులు తిరిగి ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. కల్నల్ పరీక్షిత్ పర్యవేక్షణలో తవ్వకాలు..భారత సైన్యానికి చెందిన సొరంగ నిర్మాణ నిపుణుడు కల్నల్ పరీక్షిత్ మెహ్రా పర్యవేక్షణలో తవ్వకాలు జరుగుతున్నాయి. పనుల్లో భాగంగా ఇన్‌లెట్ ఎదురైన పరిస్థితులను కల్నల్ పరీక్షిత్ మంత్రికి వివరించారు. బలహీనమైన నేల, రాళ్లు ఒక్కసారిగా విరిగిపడే ప్రమాదకర పరిస్థితులున్నందున మరో ప్రమాదం జరగకుండా తొలుత తవ్వకాల్లో వేగం తగ్గించినట్లు తెలిపారు. బలహీనమైన శిలల మండలం ఎదురైన ప్రాంతాన్ని సురక్షితంగా దాటేందుకు గొడుగు మాదిరి రక్షణ కవచం ఏర్పాటు చేసినట్లు తెలిపారుబలమైన రిబ్‌లను అమర్చడం, దశలవారీగా తవ్వడం, ముందున్న శిలల పరిస్థితిని తెలుసుకునేందుకు డ్రిల్లింగ్ చేయడం, అదనపు రక్షణ ఏర్పాట్లతో ప్రమాదాలను నియంత్రిస్తూ ముందుకు సాగినట్లు చెప్పారు. ప్రస్తుతం రెండు వైపులా కలిపి రోజుకు సుమారు ఎనిమిది మీటర్ల మేర పురోగతి నమోదవుతోందని స్పష్టం చేశారు. అవుట్ లెట్ వద్ద మూడు డ్రిల్లింగ్ భుజాలున్న బూమర్ యంత్రం ఇప్పటికే పనిచేస్తోందని, అక్కడ పనులు అవసరమైన వేగానికి చేరువలో ఉన్నాయని వెల్లడించారు.ఇన్లెట్ వద్ద కూడా ఇదే తరహా మరో యంత్రం అక్టోబరులో అందుబాటులోకి రానుందని పేర్కొంది. విద్యుత్‌తో నడిచే లోడర్లు, అధునాతన ఎక్స్కవేటర్లను కూడా పనుల్లో వినియోగిస్తున్నట్లు వివరించింది. జర్మనీ నుంచి తెప్పిస్తున్న రైలు ఇంజిన్ (లోకోమోటివ్) అక్టోబర్ నెలాఖరుకు చేరుకునే అవకాశం ఉందని తెలిపారు. దీని వినియోగంతో తవ్విన రాళ్లు, మట్టిని వేగంగా బయటకు తరలించవచ్చని, తద్వారా ఒక్కో దఫా పనికి పట్టే సమయం తగ్గుతుందని చెప్పారు.అక్టోబర్ చివరి లేదా నవంబర్ ప్రారంభం నుంచి పనుల వేగం మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. అవసరమైన యంత్రాలను సకాలంలో సమకూర్చి, తవ్వకాల ప్రతి దశలో సామర్థ్యాన్ని పెంచాలని మంత్రి ఆదేశించారు. సమీక్షలో భువనగిరి, మిర్యాలగూడ ఎంపీలు రఘువీర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మందుల సామేల్, కే.జయవీర్ రెడ్డి, వేముల వీరేశం, అనిల్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్; నీటిపారుదల శాఖ కార్యదర్శి ఈ శ్రీధర్, ఇంజినీర్ ఇన్ చీఫ్ రమేష్‌బాబు, ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజలకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

హైదరాబాద్సామాన్యుడి అస్త్రం

ఎల్‌నినో ప్రభావం వల్ల తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎదురై పంట సాగు తగ్గడంతో ఇబ్బందులు పడుతున్న గ్రామీణ ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. రాష్ట్రంలో కరువు మండలాల కూలీలకు ఉపాధి కల్పించేందుకు వీబీ జీరాంజీ (ఉపాధి హామీ) పథకం కింద కొత్తగా జాబ్‌కార్డులను మంజూరు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలను ఆదేశించింది. రాష్ట్రవ్యాప్తంగా 18 జిల్లాల్లోని 265 మండలాలను కరవు ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించిన సర్కార్, గ్రామీణ కూలీలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా గ్రామంలోనే ప్రతిరోజూ 100 నుంచి 150 మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

15 రోజుల్లోనే జాబ్‌కార్డ్ మంజూరు.. దరఖాస్తు విధానం ఇదిగో:

గ్రామీణ ప్రాంతాల్లో నివసించే 18 ఏళ్లు నిండిన పౌరులు ఎవరైనా ఈ జాబ్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. దరఖాస్తుదారు నిర్ణీత ఫారమ్‌ను() పూరించి, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజు ఫొటోను జత చేసి గ్రామ పంచాయతీ కార్యదర్శికి సమర్పించాల్సి ఉంటుంది. పంచాయతీ కార్యదర్శి ప్రాథమిక తనిఖీ తర్వాత దరఖాస్తును ఎంపీడీవో కార్యాలయానికి పంపుతారు. అర్హతలను పరిశీలించిన అనంతరం కేవలం 15 రోజుల్లోనే జాబ్‌కార్డు మంజూరు చేసేలా ప్రభుత్వం నిబంధనలు సవరించింది.

పెరిగిన వేతనం, వారం రోజుల్లోనే నగదు సీబీటీ.. ఉపాధికి భరోసా:

ప్రస్తుతం రాష్ట్రంలో 52.46 లక్షల కుటుంబాలకు చెందిన 1.08 కోట్ల మందికి ఇప్పటికే జాబ్‌కార్డులు ఉండగా, కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి తక్షణమే పనులు కేటాయించనున్నారు. వీబీ జీరాంజీ పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు కీలక మార్పులు తీసుకొచ్చాయి. కనీస వేతనం పెంపుతో పాటు, పని చేసిన వారం రోజుల్లోనే నేరుగా కూలీల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా కొత్త మార్గదర్శకాలను అమలు చేస్తున్నారు. ఈ నిర్ణయం కరువు పరిస్థితుల్లో గ్రామీణ నిరుపేద కుటుంబాలకు ఆర్థిక కొండంత అండగా నిలవనుంది.



2039 వరకు రాష్ట్రంలో కాంగ్రెస్‌దే అధికారం



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తం

బీసీలకు బీజేపీ తీవ్ర అన్యాయం చేస్తున్నది

జనాభా లెక్కల్లో ఓబీసీ కాలమ్ తొలగించడం ఏమిటి?: పీసీసీ చీఫ్

దేశవ్యాప్త కులగణనకు ఐక్య ఉద్యమం: మంత్రి పొన్నం

శంషాబాద్‌లో ఘనంగా ఓబీసీ సింహ గర్జన

రాష్ట్ర నమూనాతో కేంద్రం కులగణన చేపట్టాలని నేతల డిమాండ్

రంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 4 సామాన్యుడి అస్త్రం

రాబోయే రోజుల్లో రాష్ట్రానికి బీసీ నేత ముఖ్యమంత్రి) అవుతారని.. కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే ఇచ్చిన ధైర్యంతోనే ఈ విషయం ఘంటాపథంగా చెప్తున్నానని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్(స్పష్టం చేశారు. రాష్ట్రంలో రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రతో 'ఎవరి జనాభా ఎంత ఉందో.. వారికి అంత ప్రాతినిధ్యం దక్కాలి' అనే నినాదానికి బలమైన పునాది పడిందన్నారు.

బీసీలకు దక్కాల్సిన రాజ్యాంగబద్ధమైన వాటాను గౌరవప్రదంగా తీసుకుంటామని, అవసరమైతే పోరాడి లాక్కుంటామని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం శంషాబాద్‌లోని గొల్లపల్లిలో పీసీసీ ఓబీసీ విభాగం చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఓబీసీ సింహగర్జన బహిరంగ సభ జరిగింది. ఇందులో పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. ఓబీసీల నిజమైన రక్షకుడు రాహుల్ గాంధీ అని, ఆయన త్వరలోనే ప్రధాని కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 2039 వరకూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉం టుందని.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లతో అధికారంలోకి వస్తామన్నారు.

బీసీలకు బీజేపీ ద్రోహం..

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చేపడ్తున్న జనాభా లెక్కల్లో ఎస్సీ, ఎస్టీ కాల మ్స్ ఉంచి ఓబీసీ కాలమ్ తొలగించడం ఏమిటని, దీంతో బీసీలకు బీజేపీ తీవ్ర ద్రోహం చేస్తున్నదని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై ప్రశ్నించే ధైర్యం తెలంగాణలో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలకు లేదని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ ప్రభు త్వం ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 55 శాతానికి పైగా సర్పంచ్ స్థానాలు, మున్సిపల్ ఎన్నికల్లో 58 శాతం సీట్లు బీసీలకే కేటాయించిందని తెలిపారు. రాబోయే రోజుల్లో క్యాబినెట్, ఎమ్మెల్సీ, కార్పొరేషన్, నామినేటెడ్ పదవుల్లో బీసీల సంఖ్యను మరింత పెంచుతామని హామీ ఇచ్చారు. బీజేపీ అగ్రవర్ణాల పార్టీ అని, అందుకే బీసీల విషయంలో తీరని అన్యాయం చేస్తున్నదని, ఇందుకు జనాభా లెక్కల్లో ఓబీసీ కాలమ్ పెట్టకపోవడమే నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

దేశమంతా సమగ్ర కులగణన చేపట్టాలి: పొన్నం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కులగణన దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కులగణన కేవలం ఒక రాష్ట్రానికి సంబంధించిన అంశం కాదని.. దేశంలోని బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల హక్కులకు సంబంధించిన అంశం అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన జరగాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అన్నారు.దీని కోసం ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య పోరాటం, నిజాం వ్యతిరేక పోరాటం, తెలంగాణ ఉద్యమంలో ప్రజల ఐక్యతే విజయానికి కారణమైందని.. అదే స్ఫూర్తితో ఇప్పుడు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కోసం ఐక్యంగా పోరాడాలన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 50 శాతం రిజర్వేషన్ పరిమితి వంటి అంశాలపై చర్చ జరగాల్సిన అవసరం ఉందని మంత్రి పొన్నం పేర్కొన్నారు.రిజర్వేషన్ల విషయంలో ప్రామాణికమైన గణాంకాలు అత్యంత కీలకం అని, ప్రామాణికమైన గణాంకాల కోసం దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన నిర్వహించాల కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ శాసనసభలో చేసిన తీర్మానాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లాలని.. గ్రామసభల్లో కులగణనకు అనుకూలంగా తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఒత్తిడి తీసుకురావాలని నేతలకు సూచించారు.

రాష్ట్ర నమూనాతో కేంద్రం కులగణన చేపట్టాలి: నేతలు జనగణనలో ఓబీసీలకు ప్రత్యేక కాలమ్, స్పష్టమైన కోడ్ కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని పీసీసీ ఓబీసీ విభాగం చైర్మన్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ డిమాండ్ చేశారు. సరైన శాస్త్రీయ డేటా లేకపోవడంతోనే బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదన్నారు. శాస్త్రీయ జనాభా లెక్కల ఆధారంగానే విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు తగిన వాటా, రిజర్వేషన్లు దక్కుతాయని ఆయన తెలిపారు.ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ.. జాతీయ జనగణనలో బీసీలకు ప్రత్యేకంగా ఒక నిర్దిష్ట కోడ్ కేటాయించకపోవడంతో ఎంత మంది బీసీలు ఉన్నారనే దానిపై స్పష్టత కొరవడుతున్నదన్నారు. శాస్త్రీయ ప్రాతిపదికన లెక్కలు తేల్చకపోవడమే బీసీల వెనుకబాటుతనానికి ప్రధాన కారణమని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే దీనిపై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూహక్కుల సాధన కోసం దేశవ్యాప్తంగా కులగణన దిశగా పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. జనగణనలో బీసీ కాలమ్ చేర్చకపోవడం వల్ల సంక్షేమ పథకాలు, బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు అన్యాయం జరుగుతున్నదని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఎమ్మెల్యేలు రాజ్ ఠాకూర్, నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. బీసీలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం కావాలనే బీసీల గణనను పక్కనపెడుతూ తీవ్ర అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు.తాజా మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ.. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి బీసీ కులగణనకు మద్దతుగా తీర్మానం ప్రవేశపెట్టిన సమయంలో ప్రతిపక్ష బీజేపీ ఎమ్మెల్యేలు సభకు గైర్హాజరయ్యారని, ఇది బీసీ సంక్షేమానికి బీజేపీ ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని విమర్శించారు. కాగా, రాష్ట్రంలో చేపట్టిన కులగణన నమూనా తరహాలోనే, కేంద్రం సమగ్ర శాస్త్రీయ సర్వే ద్వారా బీసీల జనాభాను తేల్చి, వారికి దక్కాల్సిన ప్రాతినిధ్యాన్ని కాపాడాలని నాయకులు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మాజీ ఎంపీలు వీ హనుమంతరావు, అంజన్ కుమార్, ఏఐసీసీ నేత వంశీచంద్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, నేతలు జ్యోతి, ఇందిరా శోభన్, ధనలక్ష్మి, యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, జంగారెడ్డి, దేపా భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు వద్దంటే పాకీ పని చేయండి..

ఆయన వ్యాఖ్యలపై బీజేపీ, పటేల్, బ్రాహ్మణ సంఘాల తీవ్ర ఆగ్రహం

వాఘేలాకే రూ.5 లక్షలు ఇస్తామంటూ బీజేపీ నేత ప్రతి సవాల్

త్వరలో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు ఊహాగానాలు

ఇంటర్నెట్ న్యూస్, అక్టోబర్4సామాన్యుడి అస్త్రం



గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ రాజకీయ నేత శంకర్‌సింహ్ వాఘేలా చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపాయి. రిజర్వేషన్లను వ్యతిరేకించే అగ్రవర్ణాల వారు మ్యానువల్ స్కావెంజింగ్ (పారిశుద్ధ్య పనులు) చేస్తే నెలకు రూ.50,000 ఇస్తానని ఆయన చేసిన సవాల్ వివాదాస్పదంగా మారింది.నర్మదా జిల్లాలోని సాగ్‌బారాలో అక్టోబర్ 2న జరిగిన ఆదివాసీ రైతుల సమావేశంలో వాఘేలా మాట్లాడారు. ఈ సందర్భంగా రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావిస్తూ.. అది ఎవరూ ఇస్తున్న భిక్ష కాదని, దశాబ్దాలుగా అనుభవించిన వివక్షకు బదులుగా లభించిన హక్కు అని స్పష్టం చేశారు. రిజర్వేషన్లను వ్యతిరేకించే పటేల్, బనియా, బ్రాహ్మణ సామాజిక వర్గాలను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు.వాఘేలా వ్యాఖ్యలపై బీజేపీ, పాటీదార్, బ్రాహ్మణ సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. బీజేపీ నేత, బ్రహ్మ సమాజ్ నాయకుడు యజ్ఞేశ్ దవే తీవ్రంగా స్పందిస్తూ.. వాఘేలానే తన ఇంట్లో ఆ పని చేస్తే నెలకు రూ.5 లక్షలు ఇస్తానని ప్రతి సవాలు విసిరారు. పాటిదార్ నాయకుడు అల్పేష్ కథీరియా కూడా వాఘేలా తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆసక్తికరంగా, ఈ కార్యక్రమానికి గుజరాత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అమిత్ చావ్డాతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు కూడా హాజరయ్యారు.

కాంగ్రెస్‌లో చేరికపై చర్చలు

ఇదే సమయంలో శంకర్‌సింహ్ వాఘేలా తిరిగి కాంగ్రెస్ గూటికి చేరబోతున్నారనే వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. 2017లో పార్టీని వీడిన ఆయన, బీజేపీని ఓడించేందుకు తిరిగి కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధమని ఇటీవల ప్రకటించారు. దీనికి సంబంధించిన చర్చలు చివరి దశలో ఉన్నాయని సమాచారం. త్వరలో జరగనున్న గాంధీనగర్ మున్సిపల్ ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ తరపున ప్రచారం కూడా చేయనున్నారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలపై వివాదం కొనసాగుతుండగా, కాంగ్రెస్‌లో ఆయన చేరికపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

ఇండియా కూటమిలోకి విజయ్ టీవీకే.. చారిత్రక దినమన్న కాంగ్రెస్



బీజేపీ వ్యతిరేక కూటమి మరింత బలపడిందన్న మాణికం టాగోర్

ఎన్నికల కమిషన్ చీఫ్‌కు వ్యతిరేకంగా నిరసనలకు కూటమి నిర్ణయం

అక్టోబర్ 13 నుంచి 15 వరకు ఆందోళనలకు పిలుపు

ఇంటర్నెట్ న్యూస్, అక్టోబర్4సామాన్యుడి అస్త్రం

తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కజగం (టీవీకే) పార్టీ ప్రతిపక్షాల ఇండియా కూటమిలో చేరింది. ఈ విషయాన్ని తమిళనాడు కాంగ్రెస్ కమిటీ (టీఎన్‌సీసీ) అధ్యక్షుడు బి.మాణికం టాగోర్ శనివారం అధికారికంగా ప్రకటించారు.చెన్నైలోని టీఎన్‌సీసీ కార్యాలయంలో జరిగిన బహుళ పార్టీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి టీవీకే తరపున మంత్రులు ఆధవ్ అర్జున, ఎన్.మేరీ విల్సన్ హాజరయ్యారు. టీవీకే చేరికను 'చారిత్రక దినం'గా అభివర్ణించిన మాణికం టాగోర్, ఈ పరిణామంతో తమిళనాడులో బీజేపీ వ్యతిరేక కూటమి మరింత బలపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ భేటీలో కాంగ్రెస్, టీవీకేతో పాటు సీపీఎం, సీపీఐ, వీసీకే, ఎండీఎంకే, ఐయూఎంఎల్ పార్టీల నాయకులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో మరో కీలక నిర్ణయం కూడా తీసుకున్నారు. ఓటర్ల జాబితా సవరణ అంశంపై ఎన్నికల కమిషన్ చీఫ్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేపట్టాలని కూటమి నిర్ణయించింది. ఇందులో భాగంగా అక్టోబర్ 13, 14 తేదీల్లో జిల్లా స్థాయి ప్రదర్శనలు, అక్టోబర్ 15న చెన్నైలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించాలని తీర్మానించారు.ఇండియా కూటమిలో తమ పార్టీ అధికారికంగా చేరినట్లు టీవీకే మంత్రి ఆధవ్ అర్జున సైతం ధ్రువీకరించారు. అయితే, దీనిపై పార్టీ అధినేత, ముఖ్యమంత్రి విజయ్ నుంచి నేరుగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

ఫ్లైదుబాయ్ దాడి: భారత పైలట్ చెప్పిన షాకింగ్ నిజాలు



ఫ్లైదుబాయ్ విమానంలో కాక్‌పిట్ దాడి ఘటన

ప్రార్థన పేరుతో కెప్టెన్‌పై దాడికి యత్నించిన కో-పైలట్

ప్రాణాలకు తెగించి పోరాడిన భారత పైలట్ స్మిత్ మచ్చర్

ఇజ్రాయెల్ ప్రధానికి ఘటన వివరాలు తెలిపిన కెప్టెన్

దీనిని ఉగ్రప్రయత్నంగా భావిస్తున్న యూఏఈ అధికారులు

ఇంటర్నెట్ న్యూస్, అక్టోబర్4సామాన్యుడి అస్త్రం

దుబాయ్-టెల్ అవీవ్ ఫ్లైదుబాయ్ విమానంలో సెప్టెంబర్ 30న జరిగిన కాక్‌పిట్ దాడి ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. విమానం నడుపుతున్న భారత కెప్టెన్ స్మిత్ మచ్చర్.. తనపై కో-పైలట్ ఎలా దాడి చేశాడో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో మాట్లాడుతూ వివరించారు. ప్రార్థన చేసుకుంటానని చెప్పి, వెనుక నుంచి దాడికి పాల్పడ్డాడని ఆయన తెలిపారు.కెప్టెన్ స్మిత్ మచ్చర్ చెప్పిన వివరాల ప్రకారం, విమానం గాల్లో ప్రయాణిస్తుండగా ఒమన్ దేశస్థుడైన కో-పైలట్ హమామ్ అల్-హమ్మామీ ప్రార్థన చేయాలని కోరాడు. దీనికి కెప్టెన్ అంగీకరించి, గౌరవపూర్వకంగా తన దృష్టిని ముందు వైపు కేంద్రీకరించారు. నాలుగైదు నిమిషాల తర్వాత, ఉన్నట్టుండి తన తల వెనుక భాగంపై బలమైన దెబ్బ తగిలింది. మొదట విమానానికి ఏదైనా సాంకేతిక సమస్య వచ్చిందని భావించానని, కానీ దెబ్బలు కొనసాగడంతో తన పక్కనే ఉన్న కో-పైలటే దాడి చేస్తున్నాడని గ్రహించానని మచ్చర్ వివరించారు.తీవ్ర గాయాలతో కంటిచూపు మసకబారినా, ఎలాగైనా కాక్‌పిట్ తలుపు తెరిచి బయట ఉన్నవారిని అప్రమత్తం చేయాలని ప్రయత్నించారు. మొదటిసారి తలుపు తెరిచినా కో-పైలట్ దాన్ని మూసేశాడు. నేలపై పడి ఉన్న సమయంలో విమానం వేగంగా కిందికి దిగుతున్న శబ్దాలు, ప్రయాణికుల అరుపులు వినిపించాయని ఆయన చెప్పారు. "నాలో ఇంకా చివరి పోరాటం మిగిలి ఉందని భావించాను. ఇప్పుడు పోరాడకపోతే చనిపోతానని అనిపించింది" అని చెప్పిన మచ్చర్, రెండోసారి తన పూర్తి శక్తిని కూడదీసుకుని తలుపు తెరిచారు. వెంటనే విమాన సిబ్బంది, ప్రయాణికులు లోపలికి వచ్చి కో-పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనను యూఏఈ అధికారులు ఉగ్రవాద ప్రయత్నంగా అభివర్ణించారు. అనంతరం విమానాన్ని సౌదీ అరేబియాలోని తబుక్‌లో సురక్షితంగా ల్యాండ్ చేశారు. ప్రస్తుతం కెప్టెన్ స్మిత్ మచ్చర్ యూఏఈలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

వార్తలకు భయపడ్డ దొంగలు.. చోరీ చేసిన పట్టుచీరలు కొరియర్‌లో వాపస్!

తమిళనాడు వ్యాపారి షాపులో 32 పట్టుచీరల చోరీ

లగ్జరీ కారులో వచ్చి కొనుగోలు పేరుతో అపహరణ


మీడియాలో వార్తలు రావడంతో భయపడిన దొంగలు

కొరియర్ ద్వారా చోరీ సొత్తును వ్యాపారికి తిప్పి పంపిన వైనం

కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు

ఇంటర్నెట్ న్యూస్, అక్టోబర్4సామాన్యుడి అస్త్రం

తమిళనాడులో ఓ వింత చోరీ ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ పట్టుచీరల దుకాణంలో అపహరించిన ఖరీదైన చీరలను, వార్తలకు భయపడి దొంగలు మళ్లీ కొరియర్ ద్వారా యజమానికే తిప్పి పంపారు. ఈ అనూహ్య ఘటన తిరువణ్ణామలై జిల్లాలోని ఆరణి సమీపంలో ఉన్న సెవూరు గ్రామంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే.. సెవూరులోని సుబ్రహ్మణ్య స్వామి ఆలయ వీధిలో కుమార్ అనే వ్యాపారి పట్టుచీరల దుకాణం నడుపుతున్నారు. కొన్ని రోజుల క్రితం, తెలంగాణ రిజిస్ట్రేషన్ నంబర్ ఉన్న ఓ లగ్జరీ కారులో నలుగురు మహిళలతో సహా ఆరుగురు వ్యక్తులు ఆయన దుకాణానికి వచ్చారు. ఖరీదైన చీరలను పరిశీలించిన వారు, కొన్ని తక్కువ ధరవి కొనుగోలు చేసి వెళ్లిపోయారు. రెండు రోజుల తర్వాత, షాపులో ఖరీదైన చీరలు కనిపించకపోవడంతో కుమార్ అనుమానంతో సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు. కస్టమర్లలా వచ్చిన వారే చీరలను దొంగిలించినట్లు స్పష్టమైంది.వెంటనే కుమార్ ఆరణి తాలుకా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ చోరీ ఘటనపై స్థానిక వార్తాపత్రికలు, టీవీ ఛానళ్లలో కథనాలు ప్రసారమయ్యాయి. ఇది జరిగిన కొద్ది రోజులకే, చోరీకి గురైన 32 పట్టుచీరలు ఓ కొరియర్ పార్శిల్‌లో కుమార్ చిరునామాకు వచ్చాయి. ఆశ్చర్యపోయిన ఆయన పోలీసులకు సమాచారం అందించారు. ప్రస్తుతం పోలీసులు ఆ పార్శిల్ ఎక్కడి నుంచి వచ్చిందో ఆరా తీస్తూ, నిందితులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు.



భారతీయులకు రష్యాలో భారీగా ఉద్యోగాలు..

ఈ ఏడాది 70 వేల మంది భారతీయులకు రష్యాలో ఉద్యోగాలు

నిర్మాణ, లాజిస్టిక్స్ రంగాలకు అధిక ప్రాధాన్యం

రష్యాతో వాణిజ్యం పెంపునకు భారత్ ప్రయత్నాలు

చెన్నై-వ్లాదివోస్టాక్ కారిడార్‌పై కీలక చర్చలు

రష్యా సైన్యంలో చిక్కుకున్న 140 మంది భారతీయుల విడుదల

ఇంటర్నెట్ న్యూస్, అక్టోబర్4సామాన్యుడి అస్త్రం



భారత్, రష్యా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడుతున్నాయి. ఈ ఏడాది సుమారు 70,000 మంది నైపుణ్యం కలిగిన భారతీయ కార్మికులకు తమ దేశంలో ఉపాధి కల్పించేందుకు రష్యా అంగీకరించింది. ముఖ్యంగా నిర్మాణ, లాజిస్టిక్స్ రంగాల్లో ఈ నియామకాలు జరగనున్నాయి. ఈ కీలక విషయాన్ని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్వయంగా వెల్లడించారు. పార్లమెంటరీ సంప్రదింపుల కమిటీ సమావేశంలో ఆయన ఈ వివరాలు తెలిపారు.భారత్-రష్యా సంబంధాలపై జరిగిన ఈ సమావేశానికి జైశంకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, కనెక్టివిటీ, సాంస్కృతిక, ప్రజల మధ్య సంబంధాలు వంటి పలు అంశాల్లో ఇరు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని వివరించారు. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత సమతుల్యంగా విస్తరించాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయని, ఇందులో భాగంగా ఏడు కీలక రంగాల్లో రష్యాకు భారత ఎగుమతులు పెంచేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఆటోమొబైల్స్, ఫార్మాస్యూటికల్స్, ఆహార ఉత్పత్తులు, సముద్ర ఉత్పత్తులు, ఇంజినీరింగ్ వస్తువులు, రసాయనాలు, టెక్స్‌టైల్స్ రంగాల్లో ఈ అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.ఇంధన సహకారంపై మాట్లాడుతూ.. బహుళ వనరుల నుంచి ఇంధన సరఫరాలను కొనసాగించడం ద్వారా భారత వినియోగదారుల ప్రయోజనాలను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని జైశంకర్ స్పష్టం చేశారు. చెన్నై-వ్లాదివోస్టాక్ కారిడార్, అంతర్జాతీయ నార్త్-సౌత్ ట్రాన్స్‌పోర్ట్ కారిడార్, నార్తర్న్ సీ రూట్ వంటి కనెక్టివిటీ ప్రాజెక్టులపైనా సమావేశంలో చర్చించారు. భారత్-యురేషియన్ ఎకనామిక్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కుదుర్చుకునే అంశం కూడా ప్రస్తావనకు వచ్చింది.ఇదే సమయంలో ఉక్రెయిన్ సంక్షోభంపై భారత్ దౌత్యపరమైన ప్రయత్నాలను జైశంకర్ కమిటీకి వివరించారు. చర్చలు, శాంతియుత పరిష్కారానికి భారత్ ఎల్లప్పుడూ మద్దతిస్తుందని పునరుద్ఘాటించారు. రష్యా సైన్యంలో సహాయక విధుల పేరుతో చిక్కుకున్న భారతీయ పౌరుల విడుదల కోసం చేస్తున్న ప్రయత్నాలను కూడా ఆయన సభ్యులకు తెలియజేశారు. ఇప్పటివరకు సుమారు 140 మందిని సురక్షితంగా విడిపించామని, మరో 55 మంది ఆచూకీ కోసం రష్యా అధికారులతో చర్చిస్తున్నామని తెలిపారు.

ఆరోగ్యంగా ఉండాలంటే మందులను మింగడమే కాదు, పోషకాహారం తీసుకోవడం కూడా ముఖ్యమే..



ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో మందులతోపాటు ఆహారం కూడా కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా కూరగాయల్లో ఉండే విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి అవసరమైన పోషకాలను అందించి అనేక ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. కొన్ని కూరగాయలను క్రమం తప్పకుండా ఆహారంలో చేర్చుకోవడం వల్ల కాలేయ ఆరోగ్యం, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు, జీర్ణక్రియ, రోగనిరోధక శక్తి వంటి అంశాలకు మేలు జరుగుతుందని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కాలేయంలో కొవ్వు పేరుకుపోయే ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారు కాలీఫ్లవర్‌ను ఆహారంలో చేర్చుకోవచ్చు. ఇందులో ఉండే ఇండోల్స్, గ్లూకోసినోలేట్స్ వంటి సమ్మేళనాలు కాలేయం సహజంగా వ్యర్థాలను తొలగించడంలో తోడ్పడి, కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

బీట్‌రూట్, కాకరకాయ, పాలకూర..

రక్తపోటు ఉన్నవారికి బీట్‌రూట్ ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఉండే సహజ నైట్రేట్లు శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారి రక్తనాళాలను విస్తరించడంలో సహాయపడతాయి. దీంతో రక్తప్రసరణ మెరుగుపడి రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్నవారు కాకరకాయను ఆహారంలో చేర్చుకోవడం మంచిది. ఇందులో ఉండే పోలీపెప్టైడ్-పీ, కారంటిన్ వంటి సమ్మేళనాలు సహజ ఇన్సులిన్ మాదిరిగా పనిచేసి గ్లూకోజ్ నియంత్రణకు దోహదపడతాయని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో ఐరన్ లోపం ఉన్నవారికి పాలకూర మంచి ఎంపిక. ఇందులో ఐరన్‌తోపాటు ఫోలేట్ కూడా సమృద్ధిగా ఉంటుంది. ఇవి ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి అవసరం. పాలకూరతోపాటు నిమ్మరసం వంటి విటమిన్ సి అధికంగా ఉండే పదార్థాలను తీసుకుంటే ఐరన్ శోషణ మరింత మెరుగుపడుతుంది.

ముల్లంగి, క్యారెట్..

జీర్ణక్రియ సమస్యలు ఉన్నవారికి ముల్లంగి ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే పీచుపదార్థం మలబద్ధకాన్ని తగ్గించి పేగుల పనితీరును మెరుగుపరుస్తుంది. అలాగే పిత్తరసం విడుదలను ప్రోత్సహించడం ద్వారా కొవ్వు జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. కంటి ఆరోగ్యానికి క్యారెట్ ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే బీటా కెరోటిన్ శరీరంలో విటమిన్ ఎగా మారి కంటి చూపును కాపాడటంలో, కంటి ఉపరితలాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు క్యాప్సికమ్‌ను ఆహారంలో చేర్చుకోవచ్చు. ఇందులో నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఈ పోషకం తెల్ల రక్తకణాల ఉత్పత్తిని పెంచి ఇన్ఫెక్షన్లతో పోరాడేందుకు శరీరానికి సహాయపడుతుంది.

తోటకూర, ఉసిరి..

చర్మం కాంతివంతంగా ఉండేందుకు తోటకూర ఉపయోగపడుతుంది. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటంతో ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గించి చర్మానికి సహజమైన మెరుపును అందించడంలో తోడ్పడుతుంది. ఉసిరికాయను పోషకాహార నిపుణులు సూపర్‌ఫుడ్‌గా పేర్కొంటున్నారు. ఇందులో నారింజ రసం కంటే ఎన్నో రెట్లు ఎక్కువ విటమిన్ సి ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా జుట్టు, గుండె ఆరోగ్యం, జీవక్రియకు కూడా మేలు చేస్తుంది. అయితే ఈ కూరగాయలు ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ, ఇవి వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కావని గుర్తుంచుకోవాలి. ఇప్పటికే ఏదైనా వ్యాధికి చికిత్స పొందుతున్నవారు వైద్యుల సూచనల మేరకు మందులు కొనసాగిస్తూ, సమతుల్య ఆహారంలో భాగంగా ఈ కూరగాయలను చేర్చుకోవడం ఉత్తమమని నిపుణులు తెలియజేస్తున్నారు.

చపాతీలా, అన్నమా.. రెండింటిలో ఏది ఎక్కువ మేలు చేస్తుంది..?




భారతీయుల రోజువారీ ఆహారంలో చపాతీలా ? అన్నమా ? ఏది ఆరోగ్యానికి మంచిదనే చర్చ ఎప్పుడూ కొనసాగుతూనే ఉంటుంది. చాలామంది అన్నం తింటే బరువు పెరుగుతుందని, చపాతీ మాత్రమే ఆరోగ్యకరమని భావిస్తారు. అయితే పోషకాహార నిపుణులు మాత్రం ఈ అభిప్రాయం పూర్తిగా నిజం కాదని చెబుతున్నారు. ఏది మంచిదనేది కేవలం కేలరీలపై కాకుండా వ్యక్తి ఆరోగ్యం, జీవనశైలి, తీసుకునే మొత్తం ఆహారంపై ఆధారపడి ఉంటుందని వివరిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం చపాతీ, అన్నం రెండింటిలో ఏదీ పూర్తిగా మంచిదో లేదా చెడ్డదో చెప్పలేం. సాధారణంగా చపాతీ గోధుమ పిండితో తయారవుతుంది కాబట్టి ఇందులో పీచు పదార్థం, ప్రోటీన్, మెగ్నీషియం, బీ-విటమిన్లు వంటి పోషకాలు ఎక్కువగా ఉంటాయి. మరోవైపు బియ్యంలో పోషక విలువలు దాని రకాన్ని బట్టి మారుతాయి. పాలిష్ చేసిన తెల్ల బియ్యంలో పీచు పదార్థం తక్కువగా ఉండగా, బ్రౌన్ రైస్‌లో గింజ పైపొర అలాగే ఉండటం వల్ల ఎక్కువ పోషకాలు లభిస్తాయి.

తేడాలేమిటి..?

ఒక మధ్యస్థ పరిమాణంలో ఉండే చపాతీలో సుమారు 70 నుంచి 100 కేలరీలు ఉంటాయి. అదే ఒక కప్పు ఉడికించిన అన్నంలో బియ్యం రకం, వండే విధానాన్ని బట్టి సుమారు 130 నుంచి 200 కేలరీలు ఉంటాయి. అయితే ఒక ఆహారం ఆరోగ్యకరమా కాదా అనేది కేవలం కేలరీల ఆధారంగా నిర్ణయించలేమని నిపుణులు చెబుతున్నారు. అన్నం గురించి ఎక్కువగా వినిపించే విమర్శల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ (జీఐ) ఒకటి. ఇది ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలని ఎంత వేగంగా పెంచుతుందో తెలియజేస్తుంది. తెల్ల బియ్యానికి సాధారణంగా గోధుమ చపాతీతో పోలిస్తే జీఐ ఎక్కువగా ఉంటుంది.

గుండె దీర్ఘకాలంలో ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా రోజూ పాటించాల్సిన సూచనలు ఇవే..



నేటి జీవనశైలిలో శారీరక శ్రమ తగ్గిపోవడం, ఒత్తిడి పెరగడం, నిద్రలేమి వంటి కారణాల వల్ల గుండె సంబంధిత వ్యాధులు అన్ని వయసుల వారిలో పెరుగుతున్నాయి. చాలా మంది ఛాతినొప్పి, అధిక రక్తపోటు లేదా కొలెస్ట్రాల్ పెరిగిన తర్వాతే గుండె ఆరోగ్యం గురించి ఆలోచిస్తారు. అయితే గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే సమస్యలు వచ్చిన తర్వాత కాదు, ప్రతిరోజూ కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించడం అత్యంత ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. గుండె ఆరోగ్యానికి కండరాల బలం కూడా కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలో కండరాల మోతాదు ఎక్కువగా ఉంటే ఇన్సులిన్ నిరోధకత తగ్గడం, రక్తపోటు నియంత్రణలో ఉండటం, రక్తనాళాలు గట్టిపడే ప్రమాదం తగ్గడం వంటి ప్రయోజనాలు ఉంటాయి. కండరాలు కేవలం శరీర బలానికే కాకుండా గుండెను రక్షించే అవయవంలా కూడా పనిచేస్తాయి.

వీఓ2 మ్యాక్స్ అంటే..

వ్యాయామ సమయంలో శరీరం ఉపయోగించగలిగే గరిష్ట ఆక్సిజన్ పరిమాణాన్ని వీఓ2 మ్యాక్స్)గా పిలుస్తారు. ఈ స్థాయి ఎంత ఎక్కువగా ఉంటే గుండె, ఊపిరితిత్తుల పనితీరు అంత మెరుగ్గా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. వీఓ2 మ్యాక్స్ మెరుగ్గా ఉండటం వల్ల శారీరక సామర్థ్యం పెరగడం, రక్తనాళాలు ఆరోగ్యంగా ఉండటం, ఎక్కువకాలం ఆరోగ్యవంతమైన జీవితం గడిపే అవకాశం పెరుగుతుంది. వేగంగా నడవడం, సైక్లింగ్ చేయడం, రన్నింగ్ లేదా మోస్తరు తీవ్రతతో కార్డియో వ్యాయామాలు చేయడం ద్వారా దీనిని మెరుగుపరచవచ్చు. అయితే క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం తప్పనిసరి. శరీరంలో వాపు (ఇన్ఫ్లమేషన్) గాయాలు, ఇన్ఫెక్షన్లు లేదా ఇతర హానికర పరిస్థితులకు వ్యతిరేకంగా రోగనిరోధక వ్యవస్థ స్పందించే సహజ ప్రక్రియ. అయితే ఎలాంటి ప్రమాదం లేకపోయినా ఈ స్పందన ఎక్కువకాలం కొనసాగితే దానిని క్రానిక్ ఇన్ఫ్లమేషన్ అంటారు. ఇది గుండెకు నిశ్శబ్ద శత్రువులా పనిచేస్తుంది. హెచ్ఎస్-సీఆర్పీ (హ్ఞం-జ్రా), హోమోసిస్టీన్, ఇన్సులిన్ వంటి పరీక్షల ద్వారా దీని స్థాయిని అంచనా వేయవచ్చు. ఇవి నియంత్రణలో ఉంటే రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోయే ప్రమాదం కూడా తగ్గుతుంది.ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తులు

తగినంత నిద్ర ముఖ్యం..

తగినంత నిద్ర గుండె ఆరోగ్యానికి అత్యంత అవసరం. సరైన నిద్ర లేకపోతే కార్టిసోల్ అనే ఒత్తిడి హార్మోన్ పెరగడం, రక్తపోటు అధికమవడం, ఇన్సులిన్ పనితీరు దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తుతాయి. ప్రతిరోజూ ఏడు నుంచి తొమ్మిది గంటల పాటు నిద్రపోవాలని, చీకటి, చల్లని గదిలో మొబైల్ ఫోన్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు దూరంగా నిద్రించడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అధిక మానసిక ఒత్తిడి కూడా గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రధాన కారణాల్లో ఒకటి. దీర్ఘకాలిక ఒత్తిడి వల్ల కార్టిసోల్ స్థాయిలు పెరిగి శరీరంలో వాపు, రక్తనాళాలపై ఒత్తిడి పెరుగుతుంది. శ్వాస వ్యాయామాలు చేయడం, నడక అలవాటు చేసుకోవడం, ప్రకృతి మధ్య సమయం గడపడం వంటి చర్యలు నాడీ వ్యవస్థను ప్రశాంతంగా ఉంచి గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో సహాయపడతాయి.

ఆరోగ్యకరమైన జీవనశైలి ఉండాలి..

గుండెను ఆరోగ్యంగా ఉంచేందుకు సప్లిమెంట్లు లేదా ఇతర ఆధునిక పద్ధతులపై మాత్రమే ఆధారపడకుండా, ప్రతిరోజూ ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, తగిన నిద్ర, ఒత్తిడి నియంత్రణ వంటి ప్రాథమిక అలవాట్లను పాటించడం అత్యంత ప్రభావవంతమైన మార్గమని నిపుణులు సూచిస్తున్నారు. సంపూర్ణత అవసరం లేదు కానీ ప్రతి రోజు ఈ ప్రాథమిక అలవాట్లను క్రమశిక్షణతో పాటించడం గుండెను దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉంచుతుందని చెబుతున్నారు.

ఎముకల ఆరోగ్యం కోసం క్యాల్షియం మాత్రమే కాదు.. ఇవి కూడా దోహదం చేస్తాయి..



ఎముకల ఆరోగ్యం వయసు పెరిగే కొద్దీ మాత్రమే ప్రభావితమవుతుందని చాలామంది భావిస్తారు. అయితే నిపుణుల అభిప్రాయం ప్రకారం రోజువారీ జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ వంటి అంశాలు కూడా ఎముకల బలంపై కీలక ప్రభావం చూపుతాయి. ప్రతిరోజూ పాటించే కొన్ని మంచి అలవాట్లు ఎముకల సాంద్రతను పెంచి, భవిష్యత్తులో ఎముకలు బలహీనపడే ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. విటమిన్ డి శరీరంలో కాల్షియం, ఫాస్ఫరస్ వంటి ఖనిజాల శోషణకు ఎంతో అవసరం. ఈ రెండు ఖనిజాలు ఎముకల నిర్మాణం, దృఢత్వానికి కీలకం. విటమిన్ డి లోపిస్తే రక్తంలో కాల్షియం స్థాయిని నిలబెట్టేందుకు శరీరం ఎముకల్లోని కాల్షియాన్ని ఉపయోగించడం ప్రారంభిస్తుంది. దీంతో కాలక్రమేణా ఎముకలు బలహీనపడే అవకాశం ఉంటుంది. అందువల్ల తగినంత సూర్యరశ్మి పొందడం, అవసరమైనప్పుడు విటమిన్ డి ఉన్న ఆహారం లేదా వైద్యుల సూచన మేరకు సప్లిమెంట్లు తీసుకోవడం మంచిది

వ్యాయామాలు..

రెసిస్టెన్స్ ట్రైనింగ్ లేదా బరువులతో చేసే వ్యాయామాలు ఎముకలకు అవసరమైన ఒత్తిడిని కలిగించి వాటిని మరింత బలంగా మారేలా ప్రోత్సహిస్తాయి. ఈ తరహా వ్యాయామాలు ముఖ్యంగా నడుము, తుంటి భాగంలోని ఎముకల సాంద్రతను కాపాడటంలో లేదా మెరుగుపరచడంలో ఉపయోగపడతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ప్రోటీన్ కూడా ఎముకల ఆరోగ్యానికి కీలక పోషకం. ఎముకల నిర్మాణంలో ముఖ్యమైన కొలాజెన్ అనే ప్రోటీన్ అధికంగా ఉంటుంది. అంతేకాకుండా ప్రోటీన్ కండరాల బలాన్ని కాపాడి, ఎముకలపై అవసరమైన శారీరక ఒత్తిడి ఏర్పడేలా చేస్తుంది. అందువల్ల రోజువారీ ఆహారంలో తగినంత ప్రోటీన్ ఉండేలా చూసుకోవడం అవసరం. కాల్షియం ఎముకలకు బలం, దృఢత్వాన్ని ఇచ్చే ప్రధాన ఖనిజం. ఆహారం ద్వారా తగినంత కాల్షియం అందకపోతే శరీరం ఎముకల్లో నిల్వ ఉన్న కాల్షియాన్ని ఉపయోగించుకోవడం ప్రారంభిస్తుంది. ఇది దీర్ఘకాలంలో ఎముకల బలాన్ని తగ్గించే ప్రమాదం కలిగిస్తుంది. అందువల్ల పాలు, పెరుగు, పనీర్, ఆకుకూరలు, నువ్వులు వంటి కాల్షియం అధికంగా ఉండే ఆహారాలను క్రమం తప్పకుండా తీసుకోవాలి.

చురుగ్గా ఉండాలి..

రోజంతా చురుకుగా ఉండటం కూడా ఎముకల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం. నడక, మెట్లు ఎక్కడం, నిలబడి పనులు చేయడం, ఇంటి సరుకులు మోయడం వంటి సాధారణ బరువు మోయించే కార్యకలాపాలు ఎముకలపై సహజ ఒత్తిడిని కలిగించి వాటి సాంద్రతను నిలబెట్టడంలో సహాయపడతాయి. అలాగే ఇవి శరీర సమతుల్యతను, కండరాల బలాన్ని పెంచి పడిపోవడం వల్ల ఎముకలు విరిగే ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. ఎముకలు బలంగా ఉండాలంటే కేవలం కాల్షియం ట్యాబ్లెట్లను తీసుకోవడం మాత్రమే సరిపోదు. తగినంత విటమిన్ డి, కాల్షియం, ప్రోటీన్ ఉన్న ఆహారం, రెసిస్టెన్స్ వ్యాయామాలు, రోజువారీ శారీరక చురుకుదనం వంటి అలవాట్లను పాటిస్తే ఎముకల ఆరోగ్యాన్ని దీర్ఘకాలం పాటు కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

పానిక్ అటాక్, గుండె పోటు.. రెండింటికీ లక్షణాలు ఒకే విధంగా ఉంటాయా.. ఏం చేయాలి..?

ఆందోళన, ఒత్తిడి పెరిగిన సమయంలో ఛాతిలో నొప్పి, చెమటలు పట్టడం, గుండె వేగంగా కొట్టుకోవడం, చేతులు మొద్దుబారినట్లు అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తే చాలామంది గుండెపోటు వచ్చిందేమోనని భయపడతారు. అయితే ఇలాంటి లక్షణాలు పానిక్ అటాక్ సమయంలో కూడా కనిపిస్తాయి. దీంతో పానిక్ అటాక్ వల్ల నిజంగానే గుండెపోటు వస్తుందా అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆరోగ్యంగా ఉన్న వ్యక్తుల్లో ఒక్కసారి వచ్చే పానిక్ అటాక్ వల్ల నేరుగా గుండెపోటు వచ్చే అవకాశం చాలా తక్కువ. పానిక్ అటాక్, గుండెపోటు రెండింటిలోనూ ఛాతి నొప్పి, చెమటలు పట్టడం, చేతుల్లో తిమ్మిరి లేదా మొద్దుబారిన భావన, గుండె వేగంగా కొట్టుకోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అందుకే ఈ రెండు పరిస్థితులను చాలామంది వేరు చేయలేకపోతారు. ఛాతి నొప్పితో అత్యవసర విభాగానికి వెళ్లే వారిలో ఇలాంటి సందేహాలు తరచూ వస్తుంటాయి

కారణాలు బిన్నంగానే..

అయితే ఈ రెండు సమస్యలకు కారణాలు పూర్తిగా భిన్నంగా ఉంటాయి. గుండెపోటు సాధారణంగా గుండెకు రక్తాన్ని సరఫరా చేసే కరోనరీ ధమనుల్లో అడ్డంకి ఏర్పడడం వల్ల వస్తుంది. కానీ పానిక్ అటాక్ సమయంలో శరీరంలో ఒత్తిడి హార్మోన్లు ఒక్కసారిగా అధికంగా విడుదల కావడం వల్ల ఈ లక్షణాలు కనిపిస్తాయి. అందువల్ల లక్షణాలు ఒకేలా ఉన్నప్పటికీ, వాటి వెనుక ఉన్న కారణాలు వేర్వేరుగా ఉంటాయి. ఒక్కసారి వచ్చే పానిక్ అటాక్ వల్ల ఆరోగ్యకరమైన గుండెకు సాధారణంగా పెద్ద ప్రమాదం ఉండదు. అయితే తరచూ పానిక్ అటాక్‌లు రావడం, దీర్ఘకాలిక ఆందోళన, మానసిక ఒత్తిడి కొనసాగడం వల్ల కాలక్రమేణా గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరిగే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే గుండె జబ్బులు ఉన్నవారిలో ఈ ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది.

దీర్ఘకాల ఒత్తిడి ఉంటే..

దీర్ఘకాలం కొనసాగే ఒత్తిడి, ఆందోళన గుండెపై అదనపు భారం మోపి హృదయ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. అయినప్పటికీ ఆరోగ్యకరమైన గుండె సాధారణంగా ఒక పానిక్ అటాక్‌ను తట్టుకోగలదని నిపుణులు చెబుతున్నారు.

సినిమాను మీకళ్లతో చూస్తున్నా సర్!

అందం, అభినయం, అద్భుత నటనతో ప్రేక్షకుల హృదయాలను దోచుకుంటున్న యువ కథానాయకి భాగ్యశ్రీ బోర్సే. టాలీవుడ్‌లో వరుస అవకాశాలు అందిపుచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ ఇటీవల 'లెనిన్') సినిమాలో అఖిల్ అక్కినేని సరసన ఆకట్టుకుంది. ఇప్పుడీ బ్యూటీ ఏకంగా మలయాళ సీనియర్ స్టార్ మోహన్‌లాల్‌తో నటించే అవకాశం దక్కించుకుంది. భాగ్యశ్రీ మాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తోందంటూ కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి.ఇప్పుడీ విషయాన్ని ఆమే అధికారికంగా వెల్లడించింది. మోహన్ లాల్ హీరోగా తెరకెక్కుతున్న 'ఆపరేషన్ గంగా' సినిమాలో భాగ్యశ్రీ బోర్సే ఆయన పక్కన హీరోయిన్‌గా నటించనున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు మోహన్‌లాల్‌తో కలిసి దిగిన ఒక ఫోటోను సోషల్‌మీడియాలో పంచుకుంది."ప్రియమైన మోహన్‌లాల్ సార్.. మీతో కలిసి నటించడం ఒక వరంలా అనిపిస్తుంది. ప్రతిరోజు షూటింగ్‌లో, నేను సినిమాను మీ కళ్లతో చూస్తూ, మీ నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటున్నాను. మీరు నిజంగా గొప్ప ప్రతిభావంతులు సార్" అని వ్యాఖ్యలు రాసింది భాగ్యశ్రీ. ఈ చిత్రాన్ని దర్శకుడు విష్ణు మోహన్ తెరకెక్కిస్తున్నారు. ఈ ప్రాజెక్టును ఒక యథార్థ సంఘటన ఆధారంగా రూపొందిస్తున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు.



మాజీ మహిళా మావోయిస్టులకు బాలీవుడ్ ఛాన్స్!



ఛత్తీస్‌గఢ్‌లో హింసను వీడి జనజీవన స్రవంతిలో కలిసిన తొమ్మిది మంది మాజీ మహిళా మావోయిస్టులకు బాలీవుడ్‌లో నటించే అరుదైన అవకాశం లభించింది. ఇటీవల ఓ ఫ్యాషన్ షోలో వారు చేసిన ర్యాంప్ వాక్ వీడియో వైరల్ కావడంతో చిత్ర పరిశ్రమ దృష్టిని ఆకర్షించి, ఈ ఆఫర్ వారిని వరించింది.సుక్మా జిల్లాకు చెందిన ఈ తొమ్మిది మంది మహిళలు ఆగస్టులో రాయ్‌పూర్‌లో జరిగిన జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర గ్రామోద్యోగ్ శాఖ నిర్వహించిన ఈ షోలో వారు సంప్రదాయ వస్త్రాలు ధరించి ఎంతో ఆత్మవిశ్వాసంతో ర్యాంప్ వాక్ చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో 'బెంగాల్ 1947' చిత్ర దర్శకుడు ఆకాశ్ ఆదిత్య లామా వీరిని గమనించారు. తన తర్వాతి సినిమాలో వీరికి అవకాశం కల్పించేందుకు ఆయన ఆసక్తి చూపారు.

జాన్వీ మార్ఫింగ్ వీడియో: ఇది సిగ్గుచేటైన చర్య అంటూ కుష్బూ ఫైర్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని దుర్వినియోగం చేస్తూ నటి జాన్వీ కపూర్‌కు సంబంధించిన మార్ఫింగ్ వీడియోను సృష్టించడంపై సీనియర్ నటి, రాజకీయ నాయకురాలు కుష్బూ సుందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'దేవర' సినిమాలోని 'చుట్టమల్లె' పాటను మార్ఫింగ్ చేసి వైరల్ చేయడంపై ఆమె మండిపడ్డారు. ఇది వినోదం కాదని, ఒక మహిళ గౌరవానికి భంగం కలిగించే సిగ్గుచేటైన చర్య అని కుష్బూ ఘాటుగా స్పందించారు.ఈ ఘటనపై తన ఎక్స్ ఖాతాలో కుష్బూ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. "ఏఐ ద్వారా చేసిన ఈ పని అస్సలు జోక్ కాదు.



చుట్టమల్లే' మార్ఫింగ్ వీడియోపై ఎన్టీఆర్‌కు విజయ్ దేవరకొండ మద్దతు

ఏఐ సాంకేతికతను ఇంత దారుణంగా దుర్వినియోగం చేయడంపై నటుడు విజయ్ దేవరకొండ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. 'దేవర' సినిమాలోని 'చుట్టమల్లే' పాటను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న ఘటనపై జూనియర్ ఎన్టీఆర్‌కు అతడు పూర్తి మద్దతు తెలిపారు. ఈ వీడియోను రూపొందించినవారిని, ప్రచారం చేస్తున్నవారిని అసలు వదిలిపెట్టకూడదన్నాడు. వారిపై అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరాడు.జూనియర్ ఎన్టీఆర్ పోస్టును తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేసిన విజయ్.. "మనం ఇంత దిగజారిపోయామా? ఒకరిపై ఒకరం ఇంత సున్నితత్వం కోల్పోయామా?" అని ప్రశ్నించాడు.



'భోగి' టీజర్‌తో పెరిగిన అంచనాలు

శర్వానంద్.. ఇప్పటివరకు విభిన్న కథలు, క్లాస్ టచ్ ఉన్న పాత్రలతో ప్రేక్షకులను మెప్పించిన హీరో. కానీ ఈసారి ఆయన రూట్ మార్చినట్లు కనిపిస్తోంది. పూర్తిస్థాయి మాస్ యాక్షన్ అవతారంలో 'భోగి'తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమయ్యారు. తాజాగా విడుదలైన దీప్తశీర్షఅ ఽమ్ముంవతీ సినిమాపై ఒక్కసారిగా ఆసక్తిని పెంచేసింది. దర్శకుడు సంపత్ నంది మార్క్ కనిపించేలా టీజర్‌ను యాక్షన్, ఎమోషన్, పల్లెటూరి వాతావరణంతో నింపేశారు. ముఖ్యంగా శర్వానంద్ లుక్ ఆయన గత చిత్రాలకు పూర్తి భిన్నంగా ఉంది. గడ్డంతో, రఫ్‌గా కనిపిస్తూ.. కళ్లలో కోపం, మాటల్లో దూకుడు చూపించిన తీరు అభిమానులను ఆకట్టుకుంటోంది. 1960ల తెలంగాణలోకి తీసుకెళ్లిన 'భోగి'వ కథ 1960ల కాలం నాటి తెలంగాణ--మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని ఓ గ్రామం చుట్టూ తిరుగుతున్నట్లు టీజర్ చూస్తే అర్థమవుతోంది. అప్పటి గ్రామీణ సమాజంలో బలంగా ఉన్న భూస్వామ్య వ్యవస్థ, పెత్తందారుల ఆధిపత్యం, అణచివేత, హింస వంటి అంశాలను కథలో కీలకంగా చూపించినట్లు తెలుస్తోంది. ఇక్కడే శర్వానంద్ పోషిస్తున్న 'కమ్మరి గంగ' పాత్ర ఆసక్తిని పెంచుతోంది. వృత్తిరీత్యా కమ్మరి అయిన గంగ.. సాధారణ వ్యక్తిగా కనిపించినా, గ్రామంపై పెత్తనం చెలాయించే శక్తులను ఎదిరించే వ్యక్తిగా టీజర్‌లో కనిపించాడు. అతడి చుట్టూ జరిగే పరిణామాలు, తిరుగుబాటు స్వభావం సినిమాకు ప్రధాన బలంగా మారే అవకాశముంది.గ్రామస్తుల కష్టాలు, పెత్తందారుల దౌర్జన్యాలు, పోలీసులతో ఘర్షణలు, అణచివేతకు వ్యతిరేకంగా గంగ చేసే పోరాటం.



అది అస్సలు నచ్చదు.. రష్మిక కామెంట్స్ వైరల్

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న) పేర్లు వినిపిస్తేనే అభిమానుల్లో ప్రత్యేకమైన ఆసక్తి కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ జంట తమ తాజా చిత్రం 'రణబాలి' ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ఈ క్రమంలో ఇద్దరూ కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ, ఒకరిపై మరొకరు సరదాగా కామెంట్స్ చేస్తుండటంతో ఆ విషయాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి.తాజాగా సుధీర్ శ్రీనివాసన్ నిర్వహించిన ఓ పాడ్‌కాస్ట్‌లో విజయ్, రష్మికపాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు విషయాలను రష్మిక పంచుకుంది. ముఖ్యంగా విజయ్ దేవరకొండకు యానివర్సరీలు, మంత్‌వర్సరీలు వంటి ప్రత్యేక రోజులను గ్రాండ్‌గా సెలబ్రేట్ చేయడం అస్సలు నచ్చదని ఆమె చెప్పింది. ప్రతి చిన్న సందర్భాన్నీ వేడుకగా మార్చుకోవాలనే ఆలోచన విజయ్‌కు ఉండదని రష్మిక వివరించింది. అయితే విజయ్ చెప్పిన ఓ మాట మాత్రం రష్మికను ప్రత్యేకంగా ఆకట్టుకున్నట్లు తెలుస్తోంది. "నా జీవితంలోకి సెలబ్రేషన్‌ను తీసుకొచ్చింది తనే" అని విజయ్ అన్న విషయాన్ని ఆమె గుర్తుచేసుకుంది. దీంతో ప్రత్యేక రోజులను సెలబ్రేట్ చేసుకునే విషయంలో ఇద్దరి అభిప్రాయాలు వేర్వేరుగా ఉన్నప్పటికీ.. ఒకరిపై మరొకరికి ఉన్న అవగాహన మరోసారి చర్చకు వచ్చింది.ఇక వ్యక్తిత్వం గురించి కూడా రష్మిక ఆసక్తికర విషయాలు వెల్లడించింది. చరిత్ర, లాజిక్, సైన్స్ వంటి అంశాలపై విజయ్‌కు చాలా ఆసక్తి ఉంటుందని తెలిపింది.



PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.